# అరుణోదయం



పి.యస్.నారాయణ

అరుంధతి పుట్టగానే 'నీకు పెళ్ళాం పుట్టిందిరా' అన్నప్పుడే ఆ మూడుముళ్ళూ వేయించి వున్నట్లయితే ఈనాడు ఎవరికీ—ముఖ్యంగా రాజశేఖరానికి—ఇంత ఆత్మక్షోభ వుండేదికాదు!

*　　*　　*

సరిగ్గా పందొమ్మిది సంవత్సరాల తరువాత—

ఓ వానరోజు సాయంత్రం ఆరుగంటల సమయంలో—

ఇంటి మొత్తంమీద రాజశేఖరం అరుంధతి—ఒంటరిగా వున్నప్పుడు—

"బావా! నీ ఉద్దేశ్యం నాకేమీ అర్థం కావటంలేదు! ఈ అరుంధతే నీకు భార్యగా కావాలనుకుంటే నేను అభ్యంతరం చెప్పి ఫలం లేదు.. అలాగే కానియ్! నా శవానికి మూడు ముళ్ళూ వేయ్.. నీకోరిక తీర్చుకో. అరుంధతి నీ పెళ్ళామని నలుగురికీ చెప్పుకో!..కాని, అది నా గొంతులో ప్రాణముండగా జరిగే పని మాత్రం కాదని గుర్తుంచుకో!...ఎందుకు బావా లేనిపోని ఆశలు పెట్టుకుంటావ్?.. ఎమ్మే చదివావ్.. కావాల్సిన దానికన్నా ఎక్కువే లోకజ్ఞానం పొంది వుంటావ్!. కాని ఇష్టంలేని ఆడదాన్ని ఎన్నాళ్ళు భార్యగా ఉంచుకోగలుగుతావ్?.. నీ జీవితాన్ని నరకం చేసుకోనటమే గాకుండా మరొకరి జీవితాన్ని గూడా ఎందుకు నాశనం చేస్తావ్?

ఒక్కక్షణం ప్రశాంతత ఆవరించింది.

"..నీ కంటే నాకు జాలి వున్నది... నీ మీద నాకు అభిమానమున్నది... కాని నిన్ను భర్తగా ఊహించుకునే విశాలహృదయం మాత్రం నాకు లేదు బావా!...నీవేమనుకున్నాసరే!... అంతేగాదు.. నీకు చివరిసారిగ చెపుతున్నాను.. అరుంధతి నీ భార్యగా జీవితం గడుపుతుందని.."

"అరూ!..." పెద్దగా అరిచాడు రాజశేఖరం. "నా ముందు నుంచి వెళ్ళిపో అరుంధతీ!.. వెళ్ళిపో!"

అలా అరవనయితే అరిచాడుగాని, అతడి మాట మీద అతడే నిలబడలేకపోయాడు. అర్ధరాత్రి పన్నెండుగంటలప్పుడు—ప్రశాంతతతో పరిసరాలు ఊడచుట్టుకు పడుకున్నప్పుడు - నిశ్శబ్దంగ అడుగులో అడుగు వేసుకుంటూ, ఆ గృహం నుండి బయట పడ్డాడు. నల్లటి దుప్పటిలాంటి చీకటిలో కలిసిపోయాడు.

అతడు ఎంత చిన్నగా నడవటానికి ప్రయత్నిస్తేనేం? - ఎడంకాళు స్థానంలో వున్న క్రరకాలు గుండెలవిసేలా శబ్దం చేయనే చేసింది!

*　　*　　*

రెండు సంవత్సరాల తరువాత ఓ నాడు —

పేపర్లో పడిన ఫోటో చూసి ఆశ్చర్యపోయాడు రాజశేఖరం. దాని క్రింద వ్రాసి వున్న మాటలు అతనిని మరింత విభ్రాంతి పరిచినయ్—"బావా! నన్ను క్షమించి ఎక్కడున్నా సరే ఒక్కసారి ఇంటికి రావూ?—అరుంధతి."

కొన్నిక్షణాల వరకు ఆలోచనారహితుడయి—అరుంధతి పేరు క్రింద వున్న గుంటూరు చిరునామా చూస్తూ వుండిపోయాడు!

**అరుంధతి గుంటూరులో ఎందుకున్నది?**

అత్తగారి గృహమా?

ఏమో..?

ఏమైనా—!

అతడి వింత ప్రవర్తనకు ఆశ్చర్యపోతున్నారు ఎదురుగా కూర్చున్న ఓ. ఏ. స్టూడెంట్స్!

జనంలో ఒకతనిని పిలిచి, పోస్టాఫీసుకి వెళ్ళి టెలిగ్రాం ఇవ్వమంటూ ఈ విధంగా వ్రాసి ఇచ్చాడు — "స్టార్టింగ్ ఫ్రమ్ హైద్రాబాద్—టు నైట్—ఎక్స్‌ప్రెస్—రాజశేఖరం."

* * *

ఆకాశాన్ని దట్టంగా మబ్బులు ఆలుముకున్నాయి. సన్నని తుంపర ఉదయం నుండీ విడవకుండా పడుతోంది.

ఆ రెండో తరగతి రైలుపెట్టెలో, ఖాళీగా వున్న ఓ సీటు మీద జారగిలబడి, ఆనుకొని కూర్చొని వున్నాడు రాజశేఖరం—చెక్క కాలును సీటు మీదకు జేర్చి రెండవ కాలును క్రిందకు జారవిడిచి!

ఆలా కూర్చుంటే ఏదో తృప్తి!

ఆ పెట్టెలో, అతడుగాక మరో కుటుంబం వున్నది. ఉద్యోగ రీత్యా మార్పు వచ్చిందేమో, ఆ పెట్టెలో సగమంతా వాళ్ళ సామానుతో నిండిపోయి వుంది! ఇద్దరు పెద్దవాళ్ళు.. నలుగురు పిల్లలు!

రాజశేఖరం కళ్ళు మూసుకున్నా కళ్ళ ముందు ఆ కుటుంబమే మెదలసాగింది.

ఆయనకూ తన కున్నంత వయస్సే వున్నది—

—కాని, భార్య, నలుగురు పిల్లలు, ఇంత సామాను!

తనకో?—ఈ కష్టాలు తప్ప ఈ ప్రపంచంలో మరేవీ లేదనిపించింది!

ఒకనాడు తన సర్వస్వం అనుకున్న అరుంధతిని గూడా—ఒకవిధంగా—ఈ కష్టాలే తనకు దూరం చేసింది!

అవును! ఏలాంటి తను ఏలా అయ్యాడు?

గార్డు విజిల్ వూదాడు. ప్రయాణీకుల్ని చిన్నగా ఒక వూపు వూపి రైలు ముందుకు కదిలింది.

—రాజశేఖరం మనస్సు కదిలిపోయింది, అతడి ఆలోచనలు పరుగెత్త సాగినయ్.....

ఒకనాడు—తను, అమ్మా, నాన్నా, గుర్రబ్బండి దిగి గడపలో కాలు పెట్టగానే అత్తయ్య తన బుగ్గ పట్టుకొని, "నీకు పెళ్ళాం పుట్టిందిరా!" అన్నది.

దూరంగా నిలబడి వున్న మామయ్య ఫక్కున నవ్వాడు.

తరువాత కొద్ది క్షణాలలోనే, తను నన్నగా, ఒక్కగా, ఉయ్యాలలో కళ్ళు సగం మూసుకొని పడుకొని వున్న పసిపాపను చూశాడు. ఆ క్షణంలోనే తొలిసారిగా ఆ పాప తన జీవితంలో ప్రవేశించింది. ఆ మరునాడే ఆ పాపకు 'అరుంధతి' అని పేరు పెట్టారు!

అరుంధతి!—ఎంత చక్కని పేరు?

పేరేగాదు!—అరుంధతి మాత్రం?

—అనుకోని పరిస్థితులలో, మామయ్య గారి గృహంలో సభ్యుడయ్యాడు తను. పదో సంవత్సరంలో తల్లిని తండ్రిని పోగొట్టుకొని, ఆ గృహంలో ప్రవేశించిన తనకు, రెండు సంవత్సరాల క్రితం ఆ వాన రోజు అర్ధరాత్రి వరకు—ఆ గృహంలోనే అరుంధతి కళ్ళ ఎదుట కాలం గడిపాడు—అరుంధతితో గూడిన తీయటి కలల్లో కరిగిపోతూ!

—కాని, తన కలలన్నీ, కల్లలేనని తరువాత తరువాత తెలిసి వచ్చింది!

మామయ్య ఎంతగా పట్టుబడితేనేం అత్తయ్య ఎంతగా బ్రతిమలాడితేనేం?—అరుంధతి మనస్సు తనని భర్తగా అంగీకరించటానికి ఎదురు తిరిగింది!

ఆ గృహంలో, అరుంధతి మూలకంగా, తను పరాయివాడయిపోయాడు.

అంతేకాదు—

దానికి తోడు కారు ప్రమాదంలో—అందువా అజాగ్రత్తతో అరుంధతి కారు నడిపిన తరువాత—ఎంత జాగ్రత్త పడితేనేం—తన ఎడంకాలు స్థానంలో కొయ్యకాలు స్థిర నివాస మేర్పరుచుకున్నది!

దాంతోనే—తనను, అల్లుడిగా స్వీకరించేందుకు—వాళ్ళ సహకారాన్ని గూడా పోగొట్టుకున్నాడు!

—ఇంకా తనకక్కడ స్థానమేది?

—అందుకే ఆరాత్రి!...

సన్నని తుంపర, మరింత బలాన్ని పుంజుకొని జల్లుగా మారింది. రెండు చేతుల్నీ బలంగా ఉపయోగించి కిటికీకి అడ్డంగా అద్దాన్ని పైకి లాగాడు.

అద్దంలోకి కన్నార్పకుండా చూస్తుంటే రెండు సంవత్సరాల క్రితం తను చూసిన అరుంధతి కనబడుతుంది—ఆమె తనను తిరస్కరించటానికి తనలోని బీదరికమే కారణమని తనకు తెలుసు. ఆపైన పులి మీద పుట్రలా కొయ్యకాలు!

నిజమే!—

లక్షాధికారి అయిన తన మామయ్య కూతురు—ఆ దాల భరిణ తనలో ఏం చూసి భర్తగా ఎన్నుకుంటుంది?

కాని పిచ్చి ఆశతో, పిచ్చి వూహాలతో ఆ గృహంలో కాలం గడిపాడు!— ఫలిత మనుభవించాడు!

అరుంధతి లోకసహజంగానే ప్రవర్తించింది! కాదని తనేలా అనగలడు?

కాని, ఈనాడు?

ఏమో?—తనను ఎందుకు అరుంధతి అంతగా చూడాలని కోరుకుంటున్నదో?.. విచిత్రంగానే వున్నది!

తను క్షమించవల్సిన అవసరం అరుంధతికి ఎందుకు కలిగింది?'

—అవి రెండూ, తనకు అర్థంగాని ప్రశ్నలయి, రెండు నిప్పుకణాల్లా రైలు వెంట తనని అనుసరిస్తూ పరుగెడుతున్నాయి!

తన కుంటికాలును, తన బీదరికాన్ని చూసి పరిహసించేందుకా? తను ప్రస్తుతం ఏలాంటి స్థితిలో వున్నదీ చూసి ఈర్ష్య చెందమని హేళన చేయటానికా?

"ఏమో?"

ఇవన్నీ తనకు, అరుంధతిని చూచేటంత వరకు అర్థంగాని ప్రశ్నలే!

గుంటూరులో రైలు ఆగినప్పుడు, దడ దడ లాడే గుండెతో కాలు క్రింద పెట్టాడు సంచిని చేత్తో పట్టుకొని!

చిన్నగా ఒక్కొక్క అడుగే ముందుకు వేయసాగాడు.

ఆలా నాలుగు అడుగులు ముందుకు వేశాడో లేదో, ఒకవ్యక్తి వచ్చి రాజశేఖరం చేతిలోని సంచీ అందుకుంటూ, "నన్ను అరుంధతమ్మగారు పంపారు బాబూ!" అన్నాడు.

వయస్సు మీదిరి నల్లబడ్డ ముఖాన్ని అప్పుడే భుజాన వున్న మాసిన తువ్వాలు ముక్క పెట్టి తుడుచుకున్నట్లున్నది. మనిషిని అంతకు క్రితం ఎక్కడా చూచినట్లు గుర్తుకు రావటంలేదు.

మౌనంగా అనుసరించాడు రాజశేఖరం.

తన కంటే పదడుగులు ముందు వేసిన అతడు ఒక గుర్రబ్బండి దగ్గిర నిలబడి సంచిని లోపల పెట్టాడు.

రాజశేఖరం వెళ్ళి చిన్నగా

పిక్కసాగాడు:

అతడు దగ్గరగా వచ్చి, "పట్టుకోమం గారా?" అడిగాడు.

"అవసరంలేదు!"

అతన్ని ఏవో అడగాలనిపించింది...కాని ఒక్కటీ అడగలేదు. అడగలేకపోయాడు!

టకటక మ్రోత చేసుకుంటూ గుర్రపు బండి ముందుకు కదిలింది. తనని ఏదో భయంకర ప్రదేశానికి మేళతాళాలతో, తీసుకువెళుతున్నట్లుగా వున్నది ఆ గుర్రపు బండి మ్రోత.. క్షణక్షణానికి మనిషిని భయం ఆవరించగా ఉరికంబానికి దగ్గిర పడుతున్నట్లుగా ఫీలవ్వసాగడు..వళ్ళంతా చెమటలు పట్టసాగింది.

అరుంధతీ నాకెలాంటి పరీక్ష పెట్టావ్?

కౌద్ధక్షణాలలో—నీవు నన్ను అనూహ్యమవే చక్రంలో బిగించి గిరగిరా త్రిప్పి పాతాళంలోకి విసిరివేయువు గదా అరుంధతి?

నేను నీకేం హాని చేశాను?

నేనేం పాపం చేసుకున్నాను?

—శరీరమంతా అవిర్లలో తేలిపోతుంది. ఒక్కసారి ఆ పోతున్న గుర్రపుబండి లోపల నుండి బయటపడి, ఏ దూరతీరాలకో—అరుంధతిని జీవితంలో మరి చూడకుండా పారిపోవాలనిపిస్తోంది—

ఆ ఆవేశాన్ని అపుకోలేకపోయాడు.

అపును అరుంధతిని చూడడు—చూడడు—ఆమె చేతిలో పరాభవం పొందలేడు

"ఏయ్ బండి ఆపు" పెద్దగా అరుద్దామన్నంత ఉద్రేకంతో ముందుకు వంగబోయాడు

అప్పటికే ఆ గుర్రపుబండి రెండతస్థుల మేడ ముందు ఆగి వున్నది బండతను దిగి వెనక్కువచ్చి నిలబడ్డాడు

ఇక చేసేదే వున్నది? -చిన్నగా ముందుకు వంగి, ఎదురు హ్యాండిల్ పట్టుకొని, చెక్క మెట్టు మీద కాలపెట్టి క్రిందకు దిగాడు.

ఆ ఇంటి ముందు ఎడంప్రక్కగా పాదు చేసుకున్న బత్తాయి చెట్టు పై భాగాన్నంతా కప్పి వేసింది. ఒక ప్రక్కగా విచ్చి విచ్చని రెండు మొగ్గలతో వున్న గులాబి చెట్టు అంత పెద్ద ఖాళీ స్థలంలో ఒంటరితనాన్ని ఫీలవుతున్నట్లుగా విచారంతో తలవంచుకొని వున్నది.

చిన్నగా ఎడంకాలు టకటకా మ్రోత వేయసాగింది.

# అరుణోదయం

బండిలో కూర్చొని వుండగా ఆవరించిన ఆవేశమంతా వీడిపోయి నట్లనిపించింది. ప్రశాంతంగ—ఏదో తెలియని—ఎవ్వరూ లేని—లోకంలోకి వెళ్ళిపోతున్నట్లుగా లోపలకు అడుగులు వేయసాగాడు.

అరుంధతీ ఎక్కడున్నావ్?

ముందు గదిలోకి వెళ్ళాడు.

"అరుంధతీ!" తెలియని ఉద్వేగంతో కంఠం నుండి జారింది. "అరూ!.."

అరుంధతిని చూచి ఎన్నాళ్ళయింది?

ఇంకా రెండడుగులు ముందుకు వేశాడో లేదో, ఎదురుగా వున్న కర్టెన్ తొలగించుకొని—

—తొలగించుకొని....

అతడి కళ్ళు తిరగసాగినయ్..

ఆమె అరుంధతి

..అరుంధతే! ఆమె?

..అరూ ..పెద్దగా, పిచ్చిగా కేకవేశాడు

ఆమె ముఖాన బొట్టు ఏమైంది?

ఆమె చేతి గాజులు ఎందుకు తీసివేశారు.

"భగవాన్"

* * *

"కూర్చో బావా"

దూరంగా, తలుపు ప్రక్కగా పీట వేసింది.

తలవంచుక కూర్చున్నాడు. ప్రపంచం సర్వనాశనమైపోతే, తను ఒంటరిగా మిగిలి పోయినప్పుడు—ఏం చేయాలో తోచక గిలగిలలాడే వ్యక్తిలా—కూర్చున్నాడు రాజశేఖరం అరుంధతికి ఎదురుగా.

అరుంధతి తలవంచుకొని కూర తరుగుతుంది.

"అరూ ...ఏమిటిది?.. ఎందుకిలా జరిగింది?.. అసలు ఎలా సంభవించింది అరుంధతీ?" కంటి వెంట నీరు పొర్లుకొచ్చేలా వున్నది.

"బావా ఎంత చేస్తే అంతే మనకు దక్కుట!.. దానికి ఈనాడు బాధపడటం దేనికి?.. నా జీవితం అనుకోని మలుపు తిరిగిన మాట వాస్తవమేగాని.. అది సరైన మలుపేనని మాత్రం నాకనిపిస్తోంది.. చేసిన పాపం ఊరికే ఎన్నడూ పోదు బావా!"

అరుంధతి ఆ మాటలు ఏ ఉద్దేశ్యంతో అన్నదో గ్రహించలేనంత తెలివితక్కువ వాడు కాడు రాజశేఖరం!

తనని ఒకనాడు తిరస్కరించింది—దాని ఫలితం ఇది అంటోంది!

కాని—ఆమె తనని తిరస్కరించినంత మాత్రాన ఆమెకు ఇలా జరగాలని తను కలలో కూడా అనుకోలేదు—తనకి అరుంధతి మీద కోపం కలిగిన మాట వాస్తవమే.. ఆ కోపంలో ద్వేషించిన మాటా వాస్తవమే. కాని...కాని..కాని..

ఇది మాత్రం తను భరించలేని నగ్న సత్యం!

"లేదు... అరుంధతీ.. లేదు!.. నీవు ఇది భరించవలసినంత తప్పు చేశావా?"

"లేదంటావా?" తలెత్తి సూటిగా రాజశేఖరం కళ్ళల్లోకి చూడసాగింది.

ఆమె చూపులో చూపు కలపలేక పోయాడు రాజశేఖరం. ఆమె కుంకుమ లేని మొఖాన్ని చూడలేకపోయాడు. విచలితుడంబి తలదించుకున్నాడు.

అప్పటివరకు గూడు కట్టుకొని వున్న నీరు కనురెప్పల క్రింద నుండి జారి ఒళ్ళో పడింది.

అరుంధతి పేలవంగా నవ్వింది. "పిచ్చి బావా! ఎన్నో చదివిన నీవు ఈ ప్రపంచంలో ఇలా వుండిపోయావంటే.. నీ అమాయకత్వమే కారణం బావా!"

అర్థంకాలేదు రాజశేఖరానికి!

"స్నానం చేద్దువుగాని లే.. భోజనం చేసిన తరువాత తీరిగ్గా కూర్చొని ఈ అరుంధతిని గురించి ఆలోచిద్దువుగని!" అన్నది తిరిగి నవ్వటానికి ప్రయత్నిస్తూ.

"జబ్బు ఏమిటో చెప్పనే లేదు...!" అన్నాడు రాజశేఖరం. ఇంకా అతడు ఆ షాక్ నుండి కోలుకోనేలేదు.

"బావా!.. మనిషి చచ్చిపోవటానికి జబ్బే కారణమైతే ఏ జబ్బైనా ఒకటే..ఇప్పుడవన్నీ ఎందుకు..లేలే! సూర్యుడు అప్పుడే నడినెత్తి కొస్తున్నాడు!" అన్నది కత్తిపీట పక్కన పడేసి.

లేచి, రాజశేఖరం ముందుగా నడిచి బయటకు వస్తూ, "గోవిన్నా!" అని పిలిచింది.

రాజశేఖరాన్ని తీసుకువచ్చిన బండి అతడు వచ్చాడు.

"మధ్యాహ్నం భోజనానికి ఇక్కడికి రా. నీకూ వండుతున్నాను!"

"సరేనమ్మా!.."

తిరిగి వెనుదిరిగి వస్తూ, "ఒక్కొక్కసారి అనిపిస్తుంటూంది. దేవుడున్నాడో లేడో నాకయితే తెలియదుగాని... మనం

గడిపే ఈ 'జీవితం' మాత్రం మన నొప్పి చేతుల్లో లేదూ! అని!" అన్నది మొఖాన్ని పక్కకు తిప్పుకుంటూ.

"అరుంధతీ!" ఆవేశంగా అరిచాడు రాజశేఖరం.

"లేదు బావా! ఇప్పుడవన్నీ ఎందుకులే, లే..పద.. స్నానం చేద్దువుగాని..!" అన్నది చీర చెంగుతో కళ్ళొత్తుకుంటూ.

ఆమె అతడి కర్రకాలు వంక ఒక్క క్షణం నిర్లిప్తంగా చూసి ముందుకు అడుగులు వేసింది.

"గోపన్నా! అయ్యగారికి నీళ్ళు తోడి పెట్టు!"

చిక్కుకున్న ఆవేదనా వలయం నుండి బయట పడుతున్నట్లుగా చిన్నగా తలుపు ఆసరాతో నిలబడి మధ్యగదిలోకి వచ్చాడు.

స్నానంచేసి ఉతికిన గుడ్డలు కట్టుకొని తిరిగి అరుంధతి ఎదురుగా పీట మీద కొచ్చి కూర్చున్నాడు.

తరువాత అరగంటకు అన్నం వడ్డిస్తూ రాజశేఖరం వైపు చూడకుండానే, "నాకీ జీవితంలో మిగిలినవి మూడే బావా!" అన్నది కంఠం జీరబోయింది.

నోట్లో పెట్టుకోబోతున్న ముద్దను అలాగే చేతిలోనే వుంచుకొని, కళ్ళు పెద్దవి చేసుకొని ఆశ్చర్యంతో, "ఏమిటవి?" అన్నాడు.

"నీవు, అరుణ, ఈ యిల్లు—కాదంటే కాస్తో కూస్తో డబ్బు!" ఆమె కంటి వెంట నీరు బొట బొట కారసాగింది. అందుకే ఆమె తన మొఖాన్ని రాజశేఖరం తలవంచుకునేటంతవరకు ముందుకు తిప్పలేదు.

బాధతో చేతిలో ముద్ద కంచంలో పడేస్తూ చేతో కెలకసాగాడు.

రెండు సంవత్సరాల క్రితం అరుంధతి కంఠానికి, ఈ కంఠానికీ పోలికే లేదనిపించింది.

"అరూ...!" బాధతో మూలిగేడు.

అరుణ ఎవరు అని అడుగుతాడేమోనని—తలెత్తి రాజశేఖరం మొఖంలోకి చూడసాగింది.

బాధను భరించలేనట్లుగానే కంటిలోని నీటిని ఆపుకోలేకపోతున్నాడు రాజశేఖరం.

అరుంధతి కళ్ళు రెపరెపలాడించి, "కానియ్ బావా! భోజనం చేసేయ్!" అన్నది.

ఒక్క క్షణం అరుంధతి మొఖంలోకి తలెత్తి చూసి గబగబా అన్నం కలుపుకు తినసాగాడు.

* * *

# అరుణోదయం

సరిగ్గా పన్నెండు గంటలయింది.

గోడనున్న గడియారం కొట్టిన పన్నెండు గంటలను, తనకుంటి ఎడంకాలు మీద బెల్టు తీసేసిన మేర చేతో రుద్దుకుంటూ లెక్కవేశాడు.

"నిజంగా అరుంధతి జీవితం— వెన్నెల వెలుగుతో గడిచిపోవాల్సిన ఆమె జీవితం—ఎలా అయిపోయింది?"

—తన జీవితం మాత్రం?

తలుపు మీద ఎవరో కొడుతున్నారు.

లేవబోయాడు. క్రింద వున్న చేతికర్రను తీసుకునేటందుకుగాను వంగి చేతో తడుమసాగాడు.

అప్పటికే అరుంధతి వచ్చింది. "నీవు పడుకో బావా!.. నేను తీస్తాను.. అరుణ వచ్చింది!"

ఇందాక అరుంధతి మాటల్లో అరుణ పేరు ఓసారి విని వున్నాడు. అందుకనే అత్రంగా తెలియని ఉత్సుకతతో, తీసిన తలుపు వంక చూడసాగాడు.

అరుణ లోపల కాలు పెట్టింది.

చామనచాయ రంగులో వున్న ఆమె మొఖం ఎండకు కంది వింతగా మెరుస్తోంది. చేతిలోని పుస్తకాలు పట్టు తప్పుతున్నట్లు బరువుగా జారుతున్నాయి. అసలే కందిన మొఖం పరపురుషుడిని చూడటంతో మరింత ఎర్రబడింది.

"నా అరుణ!" అంది అరుంధతి రాజశేఖరం వంక చూస్తూ. ఎందుకో ఆమె అలా అంటున్నప్పుడు కంఠంలో గర్వం తొణికిసలాడింది.

అరుణ కళ్ళు సగం ఎత్తి, సిగ్గుతో తలవాలుస్తూ "నమస్కారం!" అన్నది.

"నమస్కారమమ్మా!"

అరుణ పక్కగదిలోకి వెళ్ళిపోయింది.

దారి తప్పినట్లు అరుంధతి ఆగది లోనే ఇంకా తచ్చట్లాడసాగింది.

"ఎవరీ అమ్మాయి?" రాజశేఖరం కంఠంలో ఉద్విగ్నత ఉబికింది.

"ఓ గులాబీ!" సూటిగా రాజశేఖరం మొఖంలోకి చూస్తూ అన్నది.

"పెంచుకుంటున్నావా?"

అరుంధతి కనబడింది. మొఖంలో కలవరమూ పొడసూపింది. నిగ్రహించుకుంటూ, "అవును.. అవును.." అన్నది త్వరత్వరగా.

"ఏం చేద్దామనుకుంటున్నావ్?" అసంగతమైన ప్రశ్న అనిపించినా, ఒక్క క్షణం తటపటాయించి అడిగేశాడు.

"నా దేవుడికి సమర్పిద్దామనుకుంటున్నాను" తూలుతున్నట్లుగా అడుగులు పక్కగదిలోకి [illegible] వేయసాగింది

పక్కగదిలో గాజుల చప్పుడయింది

"ఏ దేవుడు?" ఆమె నడుస్తున్నంత వడిగానే అడిగేశాడు—కాని, అప్పటికే ఆమె వెళ్ళిపోయింది

అయితే, ఆమె మాటలు మాత్రం విన వచ్చాయి.

"కాళ్ళూ చేతులూ కడుక్కోని రా అరుణా అన్నం పెడతాను"

* * *

"నీవు కాదనటానికి వీల్లేదు బావా. ఈ ప్రపంచంలో నన్ను అర్థం చేసుకున్న వారెవ్వరూ లేరు. నా మనసుకు నీవు అర్థం చేసుకున్నావో లేదోగాని నాకు మాత్రం నమ్మకమున్నది నీవు నన్ను అర్థం చేసుకో గలవని. ఇక ఏ అచ్ఛాదనా లేకుండా దూరంగా నిన్ను వుంచనీయలేను బావా నేను..."

"నీ మాట ఏలా కాదనాలో నాకు అర్థం కావటం లేదు అరుంధతీ.. కాని నా మీద ఆశలు పెట్టుకున్న కొంతమంది విద్యార్థులను నిరుత్సాహపరచాలంటే బాధగా వున్నది.. వాళ్ళకు నాలుగైదు రోజుల్లో వస్తానని వాగ్దానం చేసి వచ్చాను." అన్నాడు తల రుద్దుకుంటూ రాజశేఖరం.

అరుణ లోపల గదిలో కిటికీ ప్రక్కగా పేము కుర్చీలో కూర్చొని రాజశేఖరం మాటలను ఆసక్తిగా వింటున్నది.

"ఈ రోజే ఉత్తరం వ్రాసేయ్ బావా!.. రాలేకపోవటానికి విచారం వ్యక్తపరుస్తూ—వాళ్ళకు నిరాశ కలిగిస్తున్నందుకు క్షమాపణలతో!"

"అరుంధతీ! పరీక్షల ముందు వాళ్ళను దగా చేస్తే ఎంతగా నొచ్చుకుంటారో వూహించుకో అరూ!"

అరుంధతి నిట్టూర్పు విడిచింది. తల పక్కకు తిప్పుకుంటూ, ఒక్కసారి పెదిమను పంటి కొసతో కొరుక్కొని, "సరే బావా ఇక చేయగలిగిందేమున్నది...నేనూ అరుణా గూడా వస్తాం!.. ఈ రాత్రికే వెళ్దాం పద!.. వాళ్ళ పరీక్షలయిపోగానే తిరిగి వచ్చేద్దాం!" అన్నది.

తరువాత పక్కగదిలోకి వడివడిగా వెళ్ళి, తోసాగింది.

తలుపు ప్రక్కగా వున్న అరుణ చటుక్కున తలవంచుకొని, కన్నులను చేతిలో తీసుకున్న పుస్తకం మీద కేంద్రీకృతం చేసింది.

"అహా.." ఆవేశంగా రాజశేఖరం. [illegible]. "నీ యిష్టం అరుంధతీ! నీ యిష్టం.. నీ యిష్టం వచ్చినట్లు వ్రాయి.. సంతకం పెట్టేస్తాను.. వెంటనే వ్రాసేయ్ అరుంధతీ!" మొఖంమీద రెండు చేతులూ కప్పుకొని, తల వెనక్కు తిప్పుకున్నారు.

—అరుంధతి మాటలకు ఎదురు చెప్పలేని అశక్తుడెందుకవుతున్నాడో తనకే ఆశ్చర్యంగా వున్నది!

మొఖాన్ని గోడ వైపుకు తిప్పుకొని పడుకున్నారు. కళ్ళు మూసుకున్నా నిద్ర పట్టటంలేదు. అరుంధతి కళ్ళ ముందు తిష్ట వేసుకు కూర్చున్నది.

అరుంధతికి తన మీద ఎందుకంత జాలి ఏర్పడింది?

అరుంధతి తనని, తన ఆచ్ఛాదనలోకి, తన బంధాల్లోకి ఎందుకు లాక్కుంటున్నది?

అరుంధతే దీనికి సమాధానం చెప్పాలి!

తరువాత పావుగంటకు గాబోలు—చిన్నగా దగ్గిన చప్పుడయితే మెడ ఎత్తి చూశాడు.

అక్కడ నేల మీద అరుంధతి కూర్చొని వున్నది. ఆమెచేతిలో లెటర్ ప్యాడ్, కలమూ వున్నాయి.

చిరునవ్వుతో, "చెప్పు.. ఏం వ్రాయమంటావ్?" అన్నది.

"ఏం చెప్పమంటావ్?.. నీవే ఏదో ఒకటి వ్రాసేయ్!" అన్నాడు కళ్ళు సగువార్చి.

వ్రాస్తూ, "సామాన్లు గూడా ప్యాక్ చేసి రైల్లో పడేయమంటావా.." అన్నది అరుంధతి తలఎత్తి.

"సామాన్లంటూ ఏంవున్నాయి?.. పెట్టె, బెడ్డింగ్ కొన్ని పుస్తకాలు!"

అతడు శూన్యంలోకి చూస్తున్నాడు!

* * *

"అరుణకు ట్యూషన్ మాన్పిద్దామనుకుంటున్నాను!" అన్నది అరుంధతి గడప మీద కూర్చుంటూ.

"మాన్పించి?.." తలెత్తి సూటిగా ఆమె మొఖంలోకి చూస్తూ అన్నాడు.

పిల్లగాలి ఉండుండి మీదగాపోతుంది.

అరుణ యీట పేము కుర్చీల్లో అరుంధతి రాజశేఖరం కూర్చొని వున్నారు.

అరుణ గడప మీద తలవాల్చుకొని కూర్చుని పక్కన చేత్తో చిన్ని గీతలు గీస్తోంది.

మళ్ళా రెట్టించాడు. "మాన్పించి ఏం చేద్దామనుకుంటున్నావ్?"

అరుంధతి నవ్వింది.

"అరుణ ఏం చదువుతున్నదో మీకు తెలుసు గదా?"

"మెట్రిక్ కదూ?"

"అవును!"

"బి. ఏ. చదివేవాళ్ళకు ట్యూషన్ చెప్పే నీవు అరుణకు చెప్పటమా?"

"అంటే నాకు ఉద్యోగం కూడా ఏర్పరుస్తున్నావన్నమాట!" నవ్వి అన్నాడు రాజశేఖరం.

"అంతే గీత లేదనుకో!" పక్కున నవ్వింది అరుంధతి.

"ప్రతిపనికీ డబ్బు లెక్కబెట్టరు ఉద్యోగంలో.. ఉద్యోగంలో! అంటూ చేరినతరువాత, ఆఫీసరు ఏం చెప్పినా గొణుక్కుండా చేసి తీరాలి!" [illegible] పెద్దగా నవ్వుతూ అన్నాడు రాజశేఖరం.

అరుంధతి చటుక్కున తలెత్తింది.

ఆమెమొఖం నల్లగా మారిపోయింది.

పెదిమలు భయంతోను, వేదనతోనూ అల్లల్లాడినయ్.

కంఠం గీరబోయింది.

నీరసమైన గొంతుతో, "వద్దు బాబా వద్దు అరుణను అక్కడికే వెళ్ళనియ్!" అన్నది. మాటలు వంగి వంగిగా వున్నాయి.

ఎందుకో విచిత్రంగా అరుణమొఖంలోకి చూశాడు.—కాని, అరుణ అక్కడలేదు.

* * *

రాజశేఖరానికి ఆరాత్రి నిద్ర పట్టలేదు. ఆలోచనలు పిచ్చిపిచ్చిగా పోసాగినయ్.

అరుంధతి తనను ఎందుకు పిలిపించింది?

అరుణని గాకుండా ఏమొగపిల్లవాడినో తెచ్చుకొని పెంచుకొనివున్నట్లైతే—ఆమెకు నిజంగా, ఎప్పటికైనా ఎంతో సహాయకారిగా వుండగలిగే వాడు!

రాజశేఖరం నిద్ర పట్టక అటూ యిటూ కదలటం చూసి అరుంధతి అడిగింది. "నిద్రపట్టటం లేదాబావా?"

తనమంచానికి వేసివున్న దోమతెరలో నుండి అరుంధతి తన మంచంమీదలేచి కూర్చోవడం చూశాడు.

"ఊహూ...." అన్నట్లుగా గొణిగాడు.

"ఏదో ఆలోచిస్తున్నట్లున్నావ్?" అతి నెమ్మదిగా ప్రశ్నించింది.


"ఆలోచించటానికి ఏమున్నది?"

"అరుంధతి అనే వలయంలో చిక్కుకొని బాధపడుతున్నావా?" చిన్నగా నవ్వటానికి ప్రయత్నించింది.

"అదేదో భయంకర వలయం అనుకొని మనస్సును ఎందుకు వంచించుకోవాలి?.. నాకెందుకో అనిపిస్తోంది— జేరవలసిన చోటుకే జేరావేమోనని!...... జరిగింది ఒక పీడకల అనుకుంటె, ఇకముందు జీవితంలో కొత్తదనం గాని, విచిత్రంగానీ ఏదీ కనబడదు!"

"నిజాన్ని పీడకలగా ఎలా ఊహించను

(62 వ పేజీ చూడండి)



రాత్రులందు చదవతగిన
పుస్తకములు
5 పుస్తకములు రు. 3-80 కే.

1. కొక్కోక శాస్త్రం రు. 2-00
2. సుహాగ్రాత్ రు. 2-00
3. ప్రేమ లేఖలు రు. 2-00
4. గర్భనిరోధం రు. 2-00
5. అందము రు. 2-00

పోస్టేజి అదనం. ఒక ఫోటో ఉచితం.
JAMUNA BOOK DEPOT
Krishnapuri, Aligarh-26 (U.P.)



**బూతక (బహిష్టు) కడుపు నొప్పి ! సంతానము లేకుండుట !!**

గర్భతిత్తిలో కండ రణము, పుగాలు కారణము వలన సంతానము లేకుండుట, తెల్లపసుట వసుము నొప్పి బహిష్టు రంగ మారుట రొమ్ము లణచుట, కడుపు ఉబ్బుసము మొదలైన వాటిని నివారించి, దేహదారుఢ్యము, దేహలావణ్యము) తేజస్సు నిచ్చును వివరములకు 50 పై॥ స్టాంపుతో వ్రాయవలయును.

ఒక నెలకైన ఔషధము ధర రు 15/- పోస్టేజి రు 3/- మొత్తం రు 18/ M.O. పంపి రిజిష్టర్ద్వారా పార్శిల్ పొందండి.

ఎ ఎస్. వైద్యశాల. నెం 13, స్టేషన్ వ్యూ రోడ్, కోడంబాక్కం మద్రాసు-24.



**తెల్లవెంట్రుకలగూర్చి బాధవద్దు!**

మా నూతనకోత్త ఆయుర్వేద ఔషధం కొండ మూలికలతో తయారైంది. దానిని ఉపయోగించి, వెంటనే తెల్ల వెంట్రుకలను పోగొట్టుకొండి. పూర్తి కోర్సు రు 12.

**పొడుగరికే గౌరవం**

పొడగ్గా, ఉత్సాహంగా మా శాస్త్రీయ పద్ధతి ద్వారా తయారకండి. అమెరికన్ సైంటిఫిక్ పద్ధతి రు. 10-50. ఆర్డర్లు ఇంగ్లీషులో పంపండి

M/s. TAJCO (S-P.H.)
P. Box No 1283, Delhi-6.



**ఆధునిక బాల్ రూమ్ నృత్యం**

ఆధునిక సంఘములో ప్రతి ఒక్కరికి అవసరమైన కాలక్షేప కార్యక్రమము. ట్యూటర్ లేకుండానే యింటివద్ద నేర్చుకోండి ట్విస్ట్, రాక్-ఎన్-రోల్, రావుంబా సాంబా, టెంగో, చా-చా-చా వగైరాలు యీ పుస్తకంతో ఒకే నెలలో నేర్చుకోవచ్చు ధర రు 10/- పోస్టేజి రు. 2/- Gemini Books (SW-12) Box. 1607, Delhi-6.


# అరుణోదయం

(45వ పేజీ తరువాయి)

కోగలుగుతాం?

"నిజాన్ని నిజంగా క్షణ క్షణం గుర్తుకు తెచ్చుకుంటూ ముందు జీవితంలో పొందవలసినదేదీ లేదు గనుక!"

"అదేంమాట.....నీకు కాలు లేకపోవటమే ఒకపీడ కల అనుకొని, ఇకముందంతా కాలు వున్నట్లుగా నడవగలుగుతావా?"

"చేస్తున్నదదేగదా మరి!" నవ్వాడు విజయం సాధించినట్లుగా.

"కాదు నీవెప్పుడూ అనుకోవటంలేదు. నిజమైన కాలు స్థానంలో చెక్కకాలును ఆసరాగా తీసుకున్నావ్...... దానితో జీవితాన్ని గడపటానికి తాపత్రయ పడుతున్నావ్....నీమనస్సంతా రెండుకాళ్ళతోనూ నడుస్తున్న మనుష్యులను చూసి ఈర్ష్య నింపుకుంటున్నావ్!.......నీమీద నీవేజాలి కురిపించుకుంటూ కృంగిపోతున్నావ్...... అవునా? నిన్నునీవు వంచించుకుంటూ నా ప్రశ్నకు సమాధానంగా అబద్ధం చెప్ప వద్దు" గంభీరంగా అన్నది అరుంధతి.

ఆమె కంఠానికి అచ్చెరువొందాడు.

తను- కాదు—అని ఎలా అనగలడు?

ఓడిపోయి మౌనాన్ని ఆశ్రయించాడు.

"పిచ్చిబావా!" ఆమె తేలిక పడ్డట్లు నవ్వింది.

మాటమారుస్తున్నట్లుగా, "అరుణ పోషణ భారం నీమీద ఎందుకు వేసుకున్నావో నాకు అర్థం కావటంలేదు.!" అన్నాడు చిన్నగా.

"పోనీయ్ నీపోషణ భారాన్ని నామీద ఎందుకు వేసుకున్నావో నీకు అర్థమయిందా?"

రాజశేఖరం గుండె దడ దడ లాడింది.

అతడు సమాధానం చెప్పకపోవడంతో అరుంధతే "నీకు రెండూ ఒకేసారి అర్థమవుతయిగాని— మనస్సంతా పిచ్చి పిచ్చి ఆలోచనలతో ఖరాబు చేసుకోబోకు. దుప్పటి బిగించి పండుకొని నిద్రపో?!" అని ఫక్కున నవ్వి అరుంధతి తనపక్కమీద పడుకున్నది.

"అరుణ మీవారి తరుపు బంధువా?" మొండిగా ఇంకా ముందుకు పోసాగాడు తన ప్రశ్నలతో.

అరుంధతి మంచం మీద సగంలేచి చీకటిలో దోమతెర నడుమవున్న రాజశేఖరాన్ని చూడటానికి ప్రయత్నిస్తున్నట్లుగా కళ్ళు చించుకు చూస్తూ..... "అవును, ఆయనకు మరదలవుతుంది...చాలా బీద కుటుంబం.... అంతేగాకుండా ఆమెను అనాథగా చేస్తూ, తల్లి దండ్రులు మరణించారు. అందుకనే నాదగ్గర చేర్చుకొని, ఆమెకు అక్కయ్యనయ్యాను!" అన్నది.

అలా అంటూనే, ఇక ఏమీ మాట్లాడటం ఇష్టం లేదన్నట్లుగా, అటు తిరిగి పడుకున్నది అరుంధతి!

* * *

"నీదగ్గర పేకవున్నదా అరుంధతీ!" అడిగాడు రాజశేఖరం.

సరిగ్గా పదకొండు గంటలయింది.

అప్పటికి గంట క్రితం అరుణ ట్యూషన్‌కు వెళ్ళింది.

వెళుతున్న ఆమెను చూస్తూ అనుకున్నాడు: "పాపం రోజూ ఆమెను అంత దూరం ఎందుకు పంపాలి......ఆ చెప్పేదేదో తను చెప్ప గూడదా?.." అని ప్రశ్నించుకున్నాడు సర్వ సాధారణంగా.

"అవును! అనవసరమే!" అనికూడా అనిపించింది.

అదే అరుంధతికి చెబుదామనుకున్నాడు.

ఆరోజు అరుంధతి అడిగినపుడు, తను తొందరపడి అనుకోకుండా అలా అనేశాడు. తనమాటలకు అరుంధతి మనస్సు గాయపడింది. అందుకనే ఎన్నడూ ఆ విషయం ఆమె ముందు ఎత్తలేదు.

అరుంధతి ఎదురుగా పేము కుర్చీ తెచ్చుకు కూర్చొని, పేక మంచం మీద పడేసింది.

రాజశేఖరం పక్కగా వున్న స్టూలును మధ్యకు లాగాడు.

"నేను అరుణకు చదువు చెబుదామనుకొంటున్నాను." అన్నాడు ఉన్నట్లుండి పేకను కలిపే వాడల్లా ఆగి తలెత్తి.

అరుంధతి నిశ్చలంగా రాజశేఖరం ముఖంలోకి చూచింది.

"అది అంతగా నా కిష్టంలేదు!"

"ఎందుకని?" అన్నాడు ముందుకు వంగి.

"ఎందుకని అంటే— ప్రతి ప్రశ్నకు సమాధానాలు చెప్పటం కష్టం!- నాకిష్టం లేదు అంతే!" అన్నది గంభీరంగా.

"నీకెందుకు ఇష్టంగా లేదో నాకుతెలుసు. ఆరోజు నేనన్న మాటలు నీకు కష్టం కలిగించినయ్ కదూ?......అవునా?......"

"అయితే ఈరోజున ఈ ప్రసంగమూ నాకు కష్టం కలిగిస్తుంది..... నీవు మానుకుంటావా మరి."

దెబ్బతిన్నట్లుగా ఆమె ముఖంలోకి చూచాడు.

"అంతేకాదు... నాకు యిష్టమయిన పనులు నిన్ను ఎన్నో చేయమంటాను...చేయగలవా?"—ఏదో అవకాశాన్ని జారవిడుచుకోవటం ఇష్టంలేదన్నట్లుగా తొందర పడుతూ అడిగింది.

"చేయగలిగితే—"

"నీవు ఆలోచించుకునే ఆస్కారం లేదు. నేను చేయ మన్నప్పుడు చేయాలి."

"అఫ్‌కోర్స్ ........ పరుగెత్త మంటే పరుగెత్తలేక పోవచ్చు!" ఫక్కున నవ్వాడు.

అరుంధతి మొఖం వివర్ణమయింది. జాలిగా కన్నార్పకుండా, అలాగే అతడి వంక చూడ సాగింది. కళ్లను నీటిపొరల క్రమ్మి వేసినయి. ఒక్క సారి బాధగా కనురెప్పలు వాల్చటంతో అప్పుడప్పుడే గూడు కట్టు కట్టుకుంటున్న నీరు పట్టు తప్పి, చెంపల మీదగా గుండెలమీదకు జారినయ్.

"బావా!"

"అరూ! ... బాధపడుతున్నావా ?.." కంఠం గీరబోయింది.

"నీవు డాక్టర్‌వయి వుండవలసింది!"

"దేనికి?" వింతగా అడిగాడు.

"నీ చేత ఏదో వంక పెట్టి నాగుండె కోయించుకుండేదాన్ని.. అప్పటికి నా జీవితంలో శాంతి లభించి వుండేది.!"

"అరూ!........"

"నీకు తెలియదు బావా, నా బాధ!..నేను.. నేను ఎవ్వరికీ చెప్పలేనిది.... చెప్పలేను కూడా ఎవ్వరికీ! నిజం....నీకయినా.., నీకయినా చెప్పగలుగుతానో లేదో....చెప్ప గలిగితే..... నేను నిజంగా ధన్యురాలినే!"

"నన్ను పరాయివాడిగా వూహించుకుంటున్నావా, అరుంధతీ!"

"నాకు ఈ ప్రపంచంలో నీకు మించిన ఆప్తు లెవర్నైనా వుంటేగా, అలా అనుకోవటానికి!"

రాజశేఖరం హృదయం ఆమె మాటలకు ఆనందంతో తృళ్లిపడింది.

కొద్ది కొద్దిగా అతడి ఆశలు బలం పుంజుకో సాగినయి. ఊహలు రూపాన్ని పొంద గానికి తాపత్రయ పడుతున్నాయి. కళ్లముందు గెంతుకుంటున్న పిచ్చిపిచ్చిగీతలు సుమీగూడి, అందమైన బొమ్మలై అందాన్ని పులుము కుంటున్నాయి.... అతడు ఆమె మాటలకు ఉత్తేజితుడయ్యాడు.

"అరూ!— ఆవేశంగా అన్నాడు.

గోపన్న వచ్చారు.

"ఏం గోపన్నా! బాడుగ ఏమీ లేదా?"

"లేదమ్మా!"

"అయితే, గులాబీకి పాదు బాగుచేద్దామా" "అంటూనే లేచి నిలబడింది." ఎందుకనో ఆచెట్టున పువ్వులు సరిగ్గా పూయటం లేదు..........మళ్లీ ఎరువేదైనా తెప్పించి వేయాలిబావా! అన్నది" అంటూనే గోపన్న వెనకాలే బయటకు వెళ్లింది.

రాజశేఖరం మనస్సు మనస్సులో లేదు.

చేతిలోని పేకను ఊరికినే కలుపుతున్నాడు. దిక్కులు తోచనట్లు, ఆలోచనలకు అంతం లేదన్నట్లు ముక్కలను ఇష్టం వచ్చినట్లు పేరుస్తున్నాడు

ఉన్నట్లుండి ఒకముక్కను బయటకు లాగాడు !

రాజు!

మరోముక్క తీశాడు

రాణి!

కళ్ళు చిందుకు అబొమ్మ మొఖంలోకి చూడసాగాడు అబొమ్మలో ఏదో అందం లోపించినట్లనిపించింది ఆమె ముఖాన్ని ఏదో బోసితనం కప్పి వేసివున్నట్లనిపించింది. తరచి, తరచి చూచాడు. కళ్లముందుకు లాక్కున్నాడు. కళ్ళు నెప్పులు పుట్టేలా కన్నార్పకుండా పరిశీలించ సాగాడు.

లోపమేదో కళ్లకు కట్టినట్టయింది.

కళ్ళు ప్రఫుల్లమయినాయి.

పక్కగా కిటికీలో పెట్టివున్న కలాన్ని చేతికి తీసుకున్నాడు.

'రాణి' నుదుటిమీద కలంతో చుక్క పెట్టాడు.

"అరుంధతీ!" గొణిగాడు.

* * *

రాజశేఖరం ఆలోచనలనూ, ఆవేశాన్ని అరికట్టుకోలేక పోయాడు.

భావ పరంపరలు అతడిని ఉక్కిరి బిక్కిరి చేయగా, తనకు ఇన్నాళ్ళూ లేదనుకున్న, తనది కాదూ అనుకున్న తన ప్రియమైన వస్తువు ఈక్షణంలో తనకతిసమీపంగా వచ్చి నిలచినట్లు తనదే అవబోతున్నట్లు ఊహించుకొని ఉవ్విళ్లూర సాగాడు.

చిన్న అరుంధతి ఆమాట అనేటంత వరకూ తను చీకటిలోనే వున్నాడు. వెలుగును, అరుంధతి మనస్సును చూడలేక పోయాడు. తనని తనే దూషించుకున్నాడు.

ఒకస్త్రీ —అందునా, పరిస్థితుల ప్రభావంలో, సంఘం కట్టు బాట్లలో ఇరుక్కు పోయి— గిలగిల లాడుతున్న ఆమె యింతకు మించి ఇంకెలా చెప్పగలదు?

**ఈలోగా ఎలాగైనా ఈ విషయాన్ని** అరుంధతి ఎదుట తనకు తానుగా కదపాలి.

ఆమె వాడిపోతున్న చెంపల్లో కెంపులు చూడాలి.

కుంకుమ లేని కళావిహీనమైన ఆమె ముఖంలో తిరిగి కళాకాంతులు ప్రజ్వలింప జేయాలి.

ఆమె జీవితాన్ని తిరిగి మారేళ్ల పంట చేయాలి.!

పిడికిలి బిగుసుకు పోయింది.

తన ఈ నిర్ణయాన్ని ఇంకెవ్వరూ అడ్డగించలేరు.

* * *

పదకొండు గంట లయింది.

రాజశేఖరం భోజనం చేశాడు.

అరుంధతి భోజనం చేసింది.

అరుణ ట్యూషన్‌కు వెళ్లింది.

ఇల్లంతా— ప్రశాంతంగా,ఏదో గంభీరంగా - అరుంధతి మనస్సులా— ఆవరించినట్లుగా అనిపించింది రాజశేఖరానికి. మంచంమీద పడుకున్న తను క్షణక్షణానికి ఏదో తెలియని బాధతో కదిలే వాడిలా అటూ యిటూ కదులుతున్నాడు.

ఆవేశంలో ఉండి ఉండి ఒక్కసారిగా లేవబోతున్నాడు.

అరుంధతి అప్పటికే పక్క గదిలో మంచం వేసుకొని విశ్రాంతి తీసుకుంటున్నట్లుగా పడుకున్నది.

చివరకు, ఒక నిర్ణయానికి వచ్చిన రాజశేఖరం చిన్నగా లేచాడు.

చేతికర్ర తీసుకొని చంకకు తగిలించుకున్నాడు.

ఒక్కొక్క అడుగే అతి నెమ్మదిగా వేయసాగాడు.

అవతల గదిలో కాలు పెట్టబోతుంటే, ఒక్క క్షణం సంశయం ఆవరించగా, ఒళ్లంతా చెమటలు పట్టినట్లు ఫీలవ్వసాగాడు.

తాను పొరబాటు పడుతున్నాడేమో?

అరుంధతిని తను తప్పుగా వూహించుకోవటం లేదు గదా?

మరో అడుగు వేసే టప్పటికల్లా తన ఆ వూహాలన్నీ పిచ్చి పిచ్చి ఆలోచనలే అనిపించింది.

ఆమెకు ఆవిషయం మనస్సులోలేకపోయినట్లైతే ఎప్పుడో మర్చిపోయిన తనను, ఇంట్లోనుంచి వెళ్లిపోయిన తనను ఎందుకు అంత తాపత్రయపడి పిలిపించుకుంటుంది. వెళ్లి పోతానన్నా అంత మొండిగా ఎందుకు ఉండమని బలవంతంగా _ అవుతుంది?

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్ మాయిల్ మందు"



వెల్లరంగు, యెర్రరంగు పొడలు, దద్దులు, గజ్జి, మరియు చెడ్డనీరు వ్యాపించినందున ఏర్పడు వినుగు పుట్టలు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి

వివరములకు

సిద్ధ డాక్టర్ కే టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్‌మాయిల్, (P. O.) N. A. Dt.



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకుఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళవివరములున్నూ, మీసరియైన చిరునామా, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిర్ణేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభముమొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్ట్రగ్రహములేవైనాఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI,
(A. W. P.) Post Box No. 86, JULLUNDUR CITY

## వేసవికాలం వస్తుందని భయపడా?

అవసరం లేదు — అశోకా శాండల్ వుడ్ పేస్ – టాల్కు & అల్పర్పస్ పౌడర్సు క్రమముగా వుపయోగించిన, వేసవి తాపమే తెలియదు. చెమట గుల్లలు, చర్మము మంటలు వగైరాలను నివారించి, శరీరమును చల్లగాను, మృదువుగాను వుంచును. ఉదయం స్నానానంతరము అశోకా శాండల్ వుడ్ అల్పర్పస పౌడర్ శరీరమంతా చల్లుకొనినచో, దినమంతా చలగా, హాయిగా వుండి పనులు చూసుకో వచ్చును. సాయం స్నానానంతరం చల్లుకొనిన రాత్రి హాయిగానిద్ర వచ్చును. ఉపయోగించండి అశోకా శాండల్ వుడ్ పౌడర్సు. వేసవికి మేలైనవి.




విజయ కెమికల్సు, మద్రాసు - 7.


# అరుణోదయం

—మొఖమ్మీద చిరునవ్వు తళుక్కున మెరిసింది!

దబదబా మరే ఆలోచనా లేకుండా అడుగులు ముందుకు వేశాడు— ఎడంకాలు స్థానంలో వున్న కర్ర చిన్నగా 'టక టక' మంటుండగా!

అరుంధతి కళ్ళు మూసుకొని వున్నది. ఆమె మంచానికి అతిసమీపంగా వచ్చాడు మంచం పట్టిమీద ఒకచేయివేసి చంకకింద కర్రను తీసి పక్కన పెట్టాడు ఆవేశంగా ముందుకు వంగాడు.

నిద్రలో నవ్వుకుంటున్న అరుంధతి మొఖానికి దగ్గరగా తనమొఖాన్ని చేరుస్తూ నెమ్మదిగా, తీయగా, "అరూ!" అన్నాడు.

ఇంకాస్త ముందుకు వంగాడు. తన చెంపను ఆమెచెంపకు ఆనిస్తూ, "అరు !" అన్నాడు మంరోసారి.

అరుంధతి ఉలిక్కి పడింది.

తనముఖంలో ముఖం పెట్టి వంగినవ్వుతూ చూస్తున్న రాజశేఖరాన్ని చూడటంతో కలవర పడిపోయింది. మొఖం పాలిపోగా పెదిమలు ఒణకసాగినయ్.

రాజశేఖరం మొఖాన్ని చటుక్కునతిప్పి ఎగిరి పక్కన నిలబడింది.

"బావా......!

రాజశేఖరం మొఖం సిగ్గుతో వాలి పోయింది.

ఇద్దరూ నిర్విణ్ణులయి నోటవెంట మాటరాక నిలబడి పోయారు.

చటుక్కున రాజశేఖరం, చంకకింటకు కర్రను లాక్కున్నాడు. వెనక్కు తిరిగాడు. తాగినవాడిలా తూలుకుంటూ ఇవతలకి గదికి రాసాగడు.

అరుంధతి గొణిగింది. "నేనెంత అదృష్టవంతురాలిని......అరుణ గనుక చూస్తే ఎంత అభాసయివుండేది?"

రాజశేఖరం ఆ మాటలకు ఒక్కక్షణం కదలలేకపోయాడు!

అరుణ!...అరుణ గనుక లేకుండావున్నట్లయితే......?!

మొట్టమొదటిసారిగా అతడిలో అరుణ మీద తెలియని అసూయా, ద్వేషం ఏర్పడినయి!

(ఇంకా వుంది)


Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S.Sambhu Prasad.

పెద్దకథ:

# అరుణోదయం

పి.యస్.నారాయణ

## 2

"మనం గతాన్ని మరువలేమా, అరుంధతీ?" ఆనాటి సంఘటన మనస్సులో మెదులుతుండగా, ఓ నాడు విశ్రాంతిగా కూర్చున్నప్పుడు అన్నాడు.

"అది అయ్యేపని కాదు బావా!" నవ్వింది పేలవంగా అరుంధతి.

"ఎందుకుకాదు?..అంత కష్టమా అది?" ముందుకు వంగాడు ఆవేశంగా.

"ఆవేశపడబోకు బావా.. కోరికలు చెలరేగే వేళ మనకు సర్వస్వం చీకటిగానే కనిపిస్తుంది. కోరికలు తీరిన తరువాత సర్వం తేటతెల్లమవుతుంది. వాటి విశ్వరూపాన్ని, పరిస్థితులను, ఫలితాలను అవగాహన చేసుకోగలుగుతాం.. ఇది నేను స్వానుభవంతో చెబుతున్న విషయం.. సరేనోయ్, ఇప్పుడవన్నీ ఎందుకుగాని.. నిన్ను ఒక్క విషయం అడుగుదామనుకుంటున్నాను.. చెబుతావా?"

"అడుగు!"

"కాదులే.. అడగటం కాదు!" తప్పు సరిదిద్దుకుంటున్నట్లు త్వరత్వరగా అన్నది. "కోరుకుంటున్నాను.. నీవు కాదూ అనకూడదు బావా!"

"విషయం చెప్పకుండా వాగ్దానం తీసుకోవడం మాత్రం ఏం సబబు.. ఒక విధంగా అది జీవితాలతో చెలగాటం లాంటిది!"

"సరే! ఎందుకు ఈ రభసంతా!" చిన్నగా నవ్వింది. "నీవు వివాహం చేసుకోవాలి!"

తిరిగి రాజశేఖరం శరీరమంతా ఆమె మాటలకు ఒక్కసారిగా జలదరించింది. ఎంత నిగ్రహించుకున్నా కలవరపాటును దాచుకోలేకపోయాడు. మొఖం పాలిపోయి శూన్యంలోకి చూస్తున్నట్లుగా అరుంధతి మొఖంలోకి చూస్తూ కూర్చుండిపోయాడు

"ఏమే బావ!.. ఏమంటావ్?" అరుంధతి రెట్టించింది.

"అయితే వ్యక్తిని నిర్ణయించేది నేను!" తన ఆశకు నీరు పోసుకుంటూ అన్నాడు. అతడి మాటలు, చిన్నపిల్లవాడి తప్పటడుగుల్లా వున్నాయి.

అరుంధతి మొఖంలో ఒక్కక్షణం, కలవరపాటు తొంగి చూసింది.

"నా మీద ఆమాత్రం విశ్వాసం లేదా నీకు?" ఏదో గుంభన దాచుకుంటున్నట్లు అన్నది.

"ఆహా.. అదిగాదు.. ఈ కుంటి శేఖరానికి వివాహం అంటే, మరొకరి మెడకు ఉచ్చు బిగించటమే గదా?" తన పెదాలపై పేలవపు నవ్వు నవ్వాడు. "అందుకనే.. ఆ అధికారం నేనే వుంచుకుందామనుకుంటున్నాను!"

అరుంధతి మొఖం తెల్లబడిపోయి జాలిగా అతడి కళ్ళలోకి చూడసాగింది. ఆమె కళ్ళను నీటి పొరలు క్రమ్మినాయి. ఏదో దృశ్యం కళ్ళముందు కదిలినట్లనిపించగా కళ్ళు రెపరెపలాడించి, రాజశేఖరం మొఖంలోకి చిత్తరచూపులు చూడసాగింది.

"ఒకప్పుడు స్వార్థంతో నీకు అన్యాయమూ, మోసమూ చేసిన మాట వాస్తవమే కాని ఇప్పుడు నిర్మలమైన మనస్సుతో కోరుకుంటున్నాను— నన్ను నమ్మలేవా? నా మీద ఆ భారం మోపలేవా?" ఏడుపు ఆపుకుంటూ అన్నది.

రాజశేఖరం జాలితో కరిగిపోయాడు. కాని ఆవేశంతో సర్వం మరిచి, "నేను వివాహమంటూ చేసుకుంటే నిన్ను తప్ప మరెవ్వరినీ చేసుకోను అరుంధతీ!" అన్నాడు.

తను ఆమెను ఎలాగైనా ఒప్పించాలి!

తను ఇక జీవితంలో సుఖం అంటూ పొందాలంటే— అది ఒక్క అరుంధతి తన భార్య అవ్వడంలోనే వున్నది!

క్షణక్షణానికి అంతస్థుల మీద అంతస్థులు కట్టి వేస్తున్నాడు.

కళ్ళు వింతగా నవ్వుతున్నాయి,

మనస్సు ఎంతో ఉల్లాసంగా వున్నది.

తన జీవితంలో—అంతకు మించి కోరుకోదగ్గది ఏవున్నది?

ఆమె నుండి ఎలాంటి సమాధానమూ రాకపోవటంతో ఆలోచనలకు ఆనకట్ట వేసి అరుంధతి మొఖంలోకి కన్నార్పకుండా చూచాడు.

ఆమెను చూస్తూనే ఉలిక్కిపడ్డాడు.

శిలావిగ్రహంలా కూర్చొని వున్న ఆమెను చూస్తూనే కలవరపడ్డాడు. ఆమె శూన్యంలోకి చూస్తున్నట్టు కనురెప్పలార్పకుండా కూర్చున్నది. ఆమె నుండి ఉచ్ఛ్వాసనిశ్వాసలైనా వెలువడుతున్నాయా లేదా అన్నంత నిశ్చలంగా కూర్చొని వున్నది.

ఆమె కన్నుల నుండి నీరు ఉబికి ధారలై కారుతోంది.

"అరుంధతీ!" చాలా సన్నగా కలవరపడుతూ పిలిచాడు.

ముందుకు వంగి, కుడిచేతిని ఆమె భుజం మీద వేసి కదిలించాడు.

అరుంధతి కళ్ళు రెపరెపలాడించింది.

"అలా ఏలా ఊహించుకోగలిగావ్ బావా!" నోటిలో నుండి మాటలు వెలువడుతున్నట్లున్నాయి.

"దానిలో తప్పేవున్నది?" ఉత్సాహంగా ముందుకు జరిగాడు. "ఇరవై రెండు సంవత్సరాల్లో జీవితంలో నీ సుఖాలన్నీ హరించిపోయినయ్యా ఆసలు నీవైనా జీవితాన్ని అనుభవించాలనే సహజ కోరికను ఎందుకు అణిచి వేసుకోవాలి.. నీవు చేసుకున్న పాపమేమిటి?"

"నేను చేసుకున్న పాపమేమిటో నాకు తెలుసు...నా జీవితం ఇలా వెళ్ళిపోవాలని వ్రాసి పెట్టి వున్నప్పుడు.. తప్పించటం ఎవ్వరితరం" ఆమె మాటలు చాలా బరువుగా వున్నాయి. "అంతేకాదు బావా!.. నీలాంటి వాడికి నేను తగను!"

"నీ గురించి చెప్పుకోవల్సింది నీవు కాదు; నేను!" తానేదో విజయం సాధించుతున్నట్లుగా ఉత్సాహితుడవుతున్నాడు రాజశేఖరం.

అరుంధతి చటుక్కున లేచి నిలబడింది, "ఏమైనా కానీయ్! అది నా నిర్ణయం. బావా!.. నీవు అరుణను చేసుకోవాలి!.. అరుణ నీకు తగిన పిల్ల!" ఒక్కక్షణం కూడా అక్కడ వుండలేను, ఆ మాటలు

అన్నీ తిరగవాతి నడివడిగా వంట యింట్లోకి వెళ్ళిపోయింది.

"అరుంధతీ!" పిచ్చిగా అరిచాడు. "ఇది అసంభవం అరుంధతీ!.. అసంభవం!.. నీవు నా దానివి.. నిన్ను కాదని నేను ఎవర్నీ వివాహం చేసుకోలేను.. చేసుకోను గూడా!"

రాజశేఖరం మనస్సంతా కలుషితమయి పోయింది!

* * *

రాజశేఖరం గోడ వైపుకు తిరిగి కళ్ళు మూసుకు పడుకున్నాడు.

అరుంధతికి అలాంటి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏవున్నది?

తన సౌఖ్యాన్ని వదులుకొని మరొకరి ఆనందానికి తాపత్రయ పడాల్సిన అవసరం ఆమె కెందుకు కలిగింది?

ఊహూఁ... పిచ్చిపిచ్చి ఆలోచనలతో, ఆశయాలతో తన జీవితాన్ని వ్యర్థం చేసుకుంటోంది!

ఆమెకు ప్రాపంచిక జ్ఞానాన్ని విపులీకరించాలి...

ఎవరో తలుపు కొట్టారు.

అరుణ వచ్చి తలుపు తీసింది.

రాజశేఖరం తలెత్తి చూచాడు.

"ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఉత్తరం— అరుంధతికి!"

అరుణ సంతకం చేసి తీసుకొని వెనక్కు వచ్చి నిలబడ్డ అరుంధతికి ఇచ్చింది.

ఆత్రంగా అరుంధతి కవరు చించి చదివింది.

ఆమె ముఖంలో కొద్దిగా కలవరపాటు చూసిన ఇద్దరూ విషయం తెలుసుకోవాలని ఆతృత చెందారు!

"మా అత్తగారికి చాలా సీరియస్‌గా వున్నదట.. బావగారు వ్రాశారు— ఒకసారి వెంటనే వచ్చి చూసి వెళ్ళమని!"

"అరె! పాపం!" రాజశేఖరం జాలి చెందాడు. "ఎంత వయస్సు!"

"అరవై దాటి వుండవచ్చు!"

సాయంత్రం గోపన్న గుర్రపు బండిలో ఎక్కి చిన్న సూట్కేసుతో వెళ్ళిపోయింది అరుంధతి.

ఆలా వెళ్ళబోయేముందుగా— అరుణ అక్కడ లేకుండా చూసి—రాజశేఖరం దగ్గరగా వచ్చి, "నేను వీలయినంత తొందరలోనే వస్తాను బావా.. నీకు కావాల్సినవన్నీ ఏలవమూ లోటు రాకుండా అరుణ చూస్తుంది. అంతేకాదు... నా కంటే గూడా చురుకుగా నీ కోరిక నాలిక మీదుండగానే నెరవేర్చ గల శక్తి ఆమెకున్నది!" చిన్నగా నవ్వింది.

రాజశేఖరం మాట్లాడలేదు. చిరాగ్గా ఆమె మొఖంలోకి చూచాడు.

"ఒకవిధంగా నా ఈ ప్రయాణం భగవంతుడు కల్పించిన సంఘటనేనేమో అనిపిస్తోంది.. అరుణతో ఒంటరిగా గడిపిన ఈ కొద్దిరోజుల్లో నీవు ఆమెను బాగా అర్థం చేసుకోగలుగుతావ్!"

"అర్థం చేసుకున్నా చేసుకోకపోయినా నీ ఊహలన్నీ వమ్ము అయ్యే మాట మాత్రం నిజం!" హేళనగా నవ్వాడు.

అరుంధతి మొఖం పక్కకు తిప్పుకున్నది.

* * *

ఇక్కడ మనం ఆలోచించదగ్గ విషయాలు కొన్ని వున్నాయి.

ఈలాంటి పరిస్థితులు ఏర్పడడానికి కారణం ఎవరూ అంటే 'వీరూ' అని ఎవ్వరూ చెప్పలేకపోవచ్చు. అటు, రాజశేఖరం తొందరపడ్డాడా అంటే సమాధానమూ గట్టిగా 'అవున'ని చెప్పలేం. ఎందుకంటే అతడు అరుంధతి గృహంలో ఆ ఉద్దేశ్యంతో కాలు పెట్టనే లేదు. అదీకాక— జరిగిన



సంగతి గుర్తించి విచారించాడు. ఎంతో బాధపడ్డాడు. అతడు కల్లో గూడా అరుంధతికి అలా జరగాలని ఊహించనూ లేదు—కోరనూలేదు!

దాన్తో—అంతకుముందు ఆమె మీద, తనను తిరస్కరించిందనే నెపంతో పేరుకు పోయిన కొస్తో కూస్తో కోపం గూడా—హరించుకుపోయింది. దాని స్థానే జాలి గూడ గూడుకట్టుకున్నది!

అందుకనే, ఆమె మాటల్లో దొర్లిన కొన్ని భావాలతో అతడి దవిజీవితానికి తిరిగి పునాదులు కట్టుకున్నాడు. తను పోగొట్టుకున్న సర్వస భాగ్యాలు తిరిగి పొంద బోతున్నట్లుగా భ్రమించాడు— అంతే కాదు— దానివలన కూలిపోతున్న ఆమె జీవన విధాన్ని గూడా నిలబెట్టగలుగు తున్నాననే తృప్తి గూడా అతనిని ఆవరించుక పోయింది!— అందువలన అతడు ఎవరూ మార్చలేనంత దృఢమైన అభిప్రాయానికి వచ్చేశాడు!

అయితే—

ఈ పర్యవసానానికి అరుంధతే హేతువా అంటే—

అదీ చెప్పటం కష్టమే!

ఆమె ఎంత ధనవంతురాలయినా, ఒక ప్పుడు స్వేచ్ఛలో మునిగి, అధికారాన్ని చేజిక్కించుకొని, తల్లిదండ్రులను వ్యతిరేకించి, రాజశేఖరాన్ని కాదన్నా— సంఘాన్ని, సంఘ ఆచారాల్ని ఎదిరించాలన్నంత వూహ ఆమెకు లేదు. తన భర్త పోయాడు కాబట్టి జీవితాంతం విధవగా గడపాలనేదే ఆమెలో పాతుకుపోయిన విశ్వాసం! ఆమె మనస్సు ఇంకా— పురాతనమైనా — దురాచారమైనా సరే—ఆ ఆచారాలకే కట్టుబడి వున్నది. ఇంతవరకు అలాంటి విప్లవాత్మకమైన భావాలను ఆమె పరిసరాల్లోకి ఎవ్వరూ తీసుకురాలేదు. రాజశేఖరం—అతను అనుకో కుండానే— ఆమెలో అలాంటి భావాలు రేకెత్తించేసరికి ఆమెనే పరిస్థితులు ఆలోచనలు, సంఘటనలు తన అదుపాజ్ఞల లోకి తీసుకున్నాయి. దాన్తో—రాజశేఖరం చేసిన ప్రతిపాదనలను సమూలంగా తిరస్కరించింది!

అయితే—ఆమె రాజశేఖరం రాగానే, 'అరుణను నీవు చేసుకోవాలి!' అని విపులంగా అతడికి ఎందుకు చెప్పలేదు అని ఎవరైనా ప్రశ్నించవచ్చు.

# అరుణోపమం

—ఆమె ప్రవృత్తి విప్లవాత్మకమైనది కాదని ఇప్పుడే అనుకున్నాం. అలాంటప్పుడు, వివాహం కాని అతగాడు—తను విధవ గనుక తన ప్రసక్తి లేదు— అరుణను వివాహం చేసుకోవటానికి అంగీకరించడా— అని అనుకున్నది. ఇన్నాళ్ళ నుండీ అతడికి వివాహం కాకపోవటానికి అతడి కుంటికాలు గూడా ఒక కారణం అయివుండవచ్చు! అలాంటి పేచీలేవీ లేకుండా—అరుణ అంత విహీనగాని అరుణ— వివాహం చేసుకుంటు న్నప్పుడు, కాస్త ఎగిరి గంతేస్తాడేమోనని గూడా ఆమె ఆపోహపడి వుండవచ్చు—అది న్యాయం గూడా!

కాని అలా జరగలేదు..

ఆమె ఆలోచనలన్నీ తల్లక్రిందులయి నయి.

ఇక అరుణ సంగతి గూడా చూద్దాం—

అరుణ రాజశేఖరాన్ని వివాహం చేసుకోవ టానికి ఎందుకు అంగీకరించింది? కుంటి వాడిని ఎందుకు ఏలాంటి అభ్యంతరమూ లేకుండా ఒప్పుకున్నది?—ఇవి ఆమెకు, సంబంధించినంత వరకు ప్రశ్నలు!

ఒకటి చెప్పుకోవచ్చు దానికి కారణం— తనకు ఎవ్వరూ లేనప్పుడు, తను చిక్కుల్లో చిక్కుకున్నప్పుడు అరుంధతి రక్షించింది— ఇంత తిండి పెట్టి బట్ట యిచ్చింది— అటువంటి ఆమె కోరికను తిరస్కరించ టానికి మనస్కరించక అంగీకరించి వుండ వచ్చు!

లేదా— రాజశేఖరం 'కుంటి' తనం మీద జాలితోనైనా అంగీకరించి వుండ వచ్చు!

ఏది ఏమైనా— అన్నిటి కంటే విచిత్ర మైన ప్రశ్న మరొకటి వున్నది..

రాజశేఖరం అనుమానించినట్లుగనే— ఒకనాడు ఏహ్యతతో కసిరిగొట్టిన తనను తిరిగి అరుంధతి తన గృహానికి సాదరంగా ఎందుకు ఆహ్వానించింది? ఎందుకు జాలి చెందింది? ఎందుకు ఇష్టత ఏర్పరుచు కున్నది?— కానీ, దీనికి సమాధానం ఇంత వరకూ ఎక్కడా దొరకలేదు.. ఇకముందు ముందుగాని తెలుసుకో లేకపోవచ్చు..

అరుణ— వీళ్ళిద్దరి నడుమ పడి గిలగిలలాడి నలిగిపోతుందా అంటే ఏమో అదీ చెప్పటం కష్టమే!..

హృదయంత్రాన్ని త్రిప్పగేసిన చీకటి రాజశేఖరం మనస్సును క్రమ్మివేసింది. చుక్కలు కిటికీలో నుండి తొంగిచూస్తూ రాజశేఖరం గుండెల్లో పొడుచుకుంటున్నాయి.

అరుణ అతడు పడుకున్న గదిలో కాలు పెట్టి తలెత్తకుండానే, "ఎనిమిది గంట లయింది!" అన్నది.

రాజశేఖరం తలెత్తాడు.

"వడ్డించమంటారా?"

"నీ యిష్టం!"

"నా యిష్టానికి కాదు.. వడ్డించమంటే వడ్డిస్తాను!"

తీరాగ్గా అరుణ మొఖంలోకి చూశాడు.

"అరుంధతి నన్నెప్పుడూ ఇలా అడగ లేదు.. నేనెప్పుడు ఏం చేస్తానో ఆమెకు బాగా తెలుసు!" అంటున్నట్లుగా విసుక్కు అన్నాడు.

అరుణ గిరుక్కున వెనుతిరిగి లోపలకు వెళ్ళిపోయింది.

ఎందుకనో అరుణ ఎదురుగా నిల్చొని వుంటే, అతడి మనస్సు కలుషితమైపోతుంది.

అరుణ ఆ గృహంలో వుండి తనకు అరుంధతికి నడుమ అంతులేని అగాధాన్ని ఏర్పరుస్తున్నదనిపిస్తోంది రాజశేఖరానికి.

అరుణ మళ్ళీ వచ్చింది.

"వడ్డించాను!"

రాజశేఖరం చిన్నగా లేచాడు. వంటిం ట్లోకి నడిచాడు.

కంచం ముందు కూర్చుంటూ— "ఏకావాల్సినవన్నీ అక్కడవుంచి వెళ్ళు.. వడ్డించుకు తింటాను!" అన్నాడు.

ఒక్క క్షణమాగి, "అక్కయ్య అలా చేసే దేమో" ఏదో రోషంతో అన్నట్లుగా అన్నది అరుణ.

"అక్కయ్య అయితే ఎప్పో చేయగలి గేది.. నీవు చేస్తావా అని అన్నిం. అంతేగాదు. అక్కయ్యకున్న మనస్సు నీకు వున్నది చెప్పు.. ఇంగో అరుణా!.. నీవు నాతో అనవసరంగా ఏ విషయంలోనూ వాగ్వివాద నికి దిగవద్దు.. నేను చెప్పినట్లల్లా చేయ టమే నీవు చేయవల్సిన పని!"

మరుక్షణంలో అరుణ అక్కడలేదు!

తరువాత పదిహేను నిమిషాలకు అన్నాని తిన్నానిపించుకొని బయటకు వచ్చాడు.

మధ్యగది దాటుతూ, గోడ వైపు తిరిగి ఏడుస్తూ నిలబడి వున్న అరుణను చూ

పక్కకి జరిగి కూర్చొన్నాడు. తను అనవసరంగా ఆ అమ్మాయిని బాధిస్తున్నాడేమో

'లేదు!' అని ఎక్కడి నుండో సమాధానం వచ్చినట్టు వినిపించింది.

నడుస్తున్న వాడల్లా ఆగి, "నీ ఇంట్లో వుండటం నీ కిష్టంలేదా" అడిగాడు కర్కశంగా.

ఆమె ఏడుపు ఆపకుండానే, "నేనప్పుడే అన్నాను ఆమాట.. నేను చెప్పినంత వరకు.. ఇంకెప్పుడూ ఆరా అనబోకండి! మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. ఏ భావిలో నైనా దూకి చస్తాను!"

అతడి కోపం తారాస్థాయి నందుకున్నది.

"నా బాధతో అంత దుర్మార్గుడినని తెలపడ్డావని అంటరా. అనుకోవాలనేనా నీ ఉద్దేశ్యం.. చెప్పు! నేను నిన్ను అంతగా... నీవు ఆత్మహత్య చేసుకోవాలన్నంతగా హింసిస్తున్నానా చెప్పు అరుణా చెప్పు!" మాటిమాటికీ నిలదీసి అడిగాడు.

అతడి ప్రవర్తనకు విభ్రాంతి చెందుతూ గుడ్లప్పగించి చూడసాగింది అరుణ.

అరుంధతి పుండగా ఇద్దరూ ఎప్పుడూ ఇంతగా మొఖామొఖి పోట్లాడుకోలేదు

ఆమె వెళ్లిన ఈ ఒక్క పూటలోనే తమ మధ్య ఇంత రభస జరగాలా!

ఏమిటి కారణం

ఎందుకవుతున్నది ఇలా!

అనుకుంటూ అక్కయ్య కడుతున్న కార్యాలన్నీ ఈ ఒక్క పూటతోనే ఇలా ప్రవాహంలో పడి...

ఆమె కళ్లు తిరగసాగినయ్..

గదుమక్కున కూలబడిపోయింది.

రాజశేఖరం తడబడుతూ ముందుకు వచ్చాడు.

చంకలోని కర్రను జారవిడుస్తూ కాంప్రేవ ముందుకు వంగాడు.

అరుణ మొఖమంతా చెమటతో నిండిపోయింది. అద్యంత బాధతో శ్వాస విడుస్తున్నది. తల అటూ యిటూ వూగిపోతుంది.

రాజశేఖరం వడివడిగా లేచి, కర్రను చేతి క్రిందకు లాక్కొని వంట యింట్లోకి వెళ్లాడు. గ్లాసుతో నీళ్లు తెచ్చి ఆమె మొఖాన్ని చల్లసాగాడు.

తరువాత అయిదు నిముషాలకు కళ్లు తెరచి జాలిగా భయంగా అతడి ముఖంలోకి చూడసాగింది అరుణ.

ఆ చూపుకు అతడి హృదయం ద్రవించింది.

"అప్పుడప్పుడూ ఇలా వస్తుండేదా" నెమ్మదిగా అడిగాడు.

"ఊహూ..." తల అటూయిటూ త్రిప్పింది.

"మరెందుకలా పడిపోయావు"

"ఏమో. ఏదో భయం వేసింది!" మాటలు ఎక్కడి నుండో లోతైన భావిలో నుంచి వస్తున్నట్టున్నది. "ఎందుకలా అయిందో తెలియదు!" తడబడింది.

"లే!"

ఆమె లేవటానికి ప్రయత్నించసాగింది.

"పట్టుకుండేదా"

"అక్కరలేదు!" తల అడ్డంగా తిప్పింది.

పిందాక ఆమె ముఖం ఎర్రగా కందినట్లుయుంది. చిన్న మనిషిని ఒణుకు ఊపసాగింది. అడుగులో అడుగు వేసుకుంటూ పడకగదిలోకి నడిచింది.

రాజశేఖరం అనుసరించాడు.

"కాసేపు పడుకో!"

అరుణ మంచం మీద పడుకున్నది.

మొఖమంతా తడిసి ముద్దయి వున్నది.

పక్కన వున్న తువ్వాలు తీసుకొని చిన్నగా అద్దసాగాడు.

ఏదో చిన్నపిల్లకు సేవ చేస్తున్నట్లుగా— లాలిస్తున్నట్లుగా పిలవసాగాడు.

ఆమె కళ్లు అతడి పరిచర్యకు కృతజ్ఞతతో మెరిసినయ్. ఆశలేని నిరాశలు కావటంలేదన్నట్లుగా కాంతితోనూ, బలంతోనూ నింపుకున్నయి. ఆమె ముఖం సిగ్గుతో ముడుచుకుంది. మానసికంగా ఎంతో తేరికపడి స్వేచ్ఛగా ఊపిరి పీలవసాగింది

ఆమె కళ్లలోకి చూస్తూ అలాగే వుండిపోయాడు రాజశేఖరం. ఆ నల్లటి కనుపాపలతో గులాబీలా మెరుస్తున్న ఆమె ఆ నవ్వు, ఆ వెలుగు—అతడిని కంపరి పెట్టింది!

మరుక్షణంలోనే అరుంధతి గుర్తుకు వచ్చింది.

చటుక్కున వెనక్కు తిరిగి ఆ గదినుంచి బయటకు వచ్చేశాడు రాజశేఖరం.

బయట నిలబడి, మొఖానపట్టిన చెమటను తుడుచుకుంటూ, శూన్యంలోకి చూస్తూ వుండిపోయాడు రాజశేఖరం!

* * *

"ఇంకా ట్యూషన్‌కు వెళ్లలేదేం."

"వెళ్లలేదు!"

"అదే ఎందుకు వెళ్లలేదని అడుగుతున్నాను.. ఆరోగ్యం బాగాలేదా."

"ఆరోగ్యంగానే వున్నది!"

"మరి?"

"అక్కయ్య వచ్చిందా? ట్యూషన్‌కి వెళ్లదలుచుకోలేదు!"


"ఎందుకని" ముందుకు వంగాడు కళ్లు పెద్దవిచేసికొని.

ఆమె ఒక్కక్షణమాగి, "మీకు కోపమైనా కావాల్సి వస్తుందేమోనని!" వోరగా చూస్తూ అన్నది.

"హుం" అనరా లేకుండా కొన్ని గంటలైనా గడపలేని అసమర్థుడ ననుకుంటున్నావా నేను." మొఖాన మొగం పెట్టుకొని అన్నాడు.

అతడి కంఠానికి ఆమె బిత్తరిల్లింది.

'భయంతో కళ్లు రెపరెప లాడిస్తూ



"కాని నా ఉద్దేశ్యం కాదు!" అన్నది.

ఆలస్యం చేయకుండానే, "అయితే మీ అక్కయ్య ఉద్దేశ్యమా?" అన్నాడు.

"అవును!" అంటుందేమోనని ఆత్రంగా చూశాడు. అలా అనివుంటే కలుషితమైన ఆ సమయంలో గూడా తనకు తృప్తి అనిపించేలావున్నది మనస్సు.

"కాదు!" అన్నది అరుణ నిశ్చలంగా శూన్యంలోకి చూస్తూ.

ఇక ఒక్క క్షణం కూడా అక్కడ వుండకుండా లోపలికి వెళ్ళిపోయింది.

విసురుగా తలను అటూ యిటూ త్రిప్పసాగాడు. కర్రను చంక కిందను జేర్చుకున్నాడు. ఆమెను వెంబడిస్తున్నట్టుగా ఆమె గదిలోకి పరుగెత్తాడు.

"ట్యూషన్‌కు వెళ్ళు.. నీవు ఇక్కడ ఒక్క గంట లేనంతనే నేనేమీ చచ్చిపోను!" అన్నాడు అగ్నికి ఆజ్యం వేస్తున్నట్టుగా—ఆమె ముఖానికి మరింత వేదనను తోడుచేస్తూ.

అరుణ భయంతో—అతడి ప్రవర్తన వలన కలిగిన భయంతో గిలగిలలాడిపోసాగింది.

ముఖం పక్కకు తిప్పుకొని ఏడ్వసాగింది.

"ఇదొకటి —మాటకు ముందు ఆ ఏడుపు దేనికి? నేను నిన్నేమైనా కొడుతున్నానా, తిడుతున్నానా?" రంయ్యన లేచాడు.

ఆమె రెండు చేతులతోనూ ముఖాన్ని కప్పుకున్నది. ఆమె ఏడుపు మరింత ఎక్కువ అయింది.

"ఏమిటీ వ్యక్తి?" ఆమె విస్తుపోసాగింది.

అయన ఆ గృహంలో కాలు పెట్టిన నాటి నుండీ ఎప్పుడూ క్రితం సాయంత్రం నుండీ ప్రవర్తిస్తున్నట్టుగా ప్రవర్తించ లేదు!

తనేం చేసింది?

తను చేసిన తప్పేమిటి?

అతడి ప్రవర్తనకు— అలాంటి ప్రవర్తనకు హేతువేమిటి?

ఈలాంటి మనిషితోటి—తన జీవితం తన అక్కయ్య ఉద్దేశ్యం అలా —ముడిబడబోతున్నది?

భగవాన్!

ఆమె కళ్ళు తిరగసాగినయ్!

మంచంకోడు పట్టుకొని అక్కడే చెమటలు కక్కుతూ నిలబడిపోయింది.

ఆమె అటూ యిటూ వూగిపోతున్నది.

మరుక్షణంలో ఆమె అక్కడే కుప్పలా కూలిపోతుందనగా రాజశేఖరం ముందుకు దూకుతున్నట్లుగా అడుగులేసి, ఆమెను పట్టుకున్నాడు. బలంగా పక్కకు లాగి మంచంమీద పడుకోపెట్టాడు.

అంతటితో రాజశేఖరం ఆవేశమంతా చప్పగా చల్లారిపోయింది! కోపాన్నంతా మర్చిపోయాడు...

వడివడిగా వంట యింట్లోకి వెళ్ళి మంచినీళ్ళ గ్లాసుతో ఆమె దగ్గరకు వచ్చాడు.

జాలి నిండిన గుండెతో ఆమెకు సపర్యలు చేయసాగాడు!

* * *

"గోపన్నా! సాయంత్రం గనుక ఖాళీగా వుంటే పెందరాళే ఇంటికిరా.. ఎక్కడికైనా వెళ్దాం!"

"అలాగే బాబు!"

కాస్త ఆ యింటికి, అందునా అరుణకు దూరంగా తిరగాలనిపిస్తోంది రాజశేఖరానికి.

"అరుంధతి ఎప్పుడు వస్తుందా ఏమో" అని ఒక్క రోజులోనే కొట్టుకుపోసాగాడు.

అయిదుగంటలకే గోపన్న బండిని తీసుకొని వచ్చాడు.

ఆ వూరువచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా ఆ యింటినుండి బయట కాలు పెడుతున్నాము. ఏదో స్వేచ్ఛ కావాలన్నట్లు ఏదో స్వేచ్ఛ పొందబోతున్నట్లు.

గుడ్డలు మార్చుకుంటుండగా గోపన్న వచ్చి, "చిన్నమ్మ గారిని గూడా తీసుకెళ్దామా బాబూ!" అడిగాడు.

"ఎందుకు" అన్నాడు నుదురు ముడివేసి. మరుక్షణంలోనే అతడి ముందు తేలికపాటం ఇష్టంలేక, "నేనేదో నాలుగు రోజుల్లో వూరికే తిరిగి వద్దామనుకుంటున్నాను.. అనవసరంగా ఆమె ఎందుకు?" అని నవ్వాడు.

"కాదులే బాబు! అంతంత కొంపలో ఆమె మాత్రం ఒక్కతెలా వుంటుంది?... అరుంధతమ్మ గారు గూడా ఎన్నడూ ఆమెను ఒంటరిగా వదిలి వెళ్ళలేదు!" అన్నాడు. చాలా చొరవ తీసుకుంటున్నట్లుగా.

రాజశేఖరానికి చిరాకు వేసింది అతడి అసంగతమైన ప్రసంగానికి.

"అంతే అడుగు.. వస్తే నాకు మాత్రమే అభ్యంతరం" అన్నాడు విసుక్కుంటున్నట్లుగా— కాస్త గంభీరతను గూడా వహించి.

తనేదో కాస్త తేలిగ్గా వూపిరి పీల్చుకుందామని బయటకు వెళుతుంటే ఈ గోపన్న వ్యవహారమేమిటీ మధ్యలో— అసలు ఎవరికీ ఇంట్లో అంతగా చనువివ్వకూడదు— అరుంధతి రాగానే చెప్పాలి!

గోపన్న వెళ్ళి వచ్చాడు.

"వస్తున్నదా" ఆత్రంగా అడిగాడు.

"రానన్నది బాబూ!"

తేలిగ్గా శ్వాస పీల్చుకున్నాడు రాజశేఖరం.

"మీరు రమ్మంటే గాని రాదు బాబూ!... ఆమెకు అసలే అభిమానం జాస్తి!"


అతడి మాటలు తలా తోక లేకుండా వున్నట్లనిపించగా ముళ్ళ మీద నుల్చున్నట్లుగా గిలగిలలాడాడు రాజశేఖరం.

"ఆమె రానంటుంటే నన్నేం చేయమంటావ్?" చిరాగ్గా అన్నాడు.

గోపన్న జంకుతునే—"మీరు రమ్మనమనండి!.. వస్తుంది!" అన్నాడు నసుగుతున్నట్లుగా.

కోపంతో విసురుగా చేతిలో వున్న దువ్వెనను టేబుల్ మీదకు విసిరివేసి

అది మీ వెంట్రుకే అయ్యుంటుంది సార్!



ఆమె గదిలోకి వెళ్ళాడు.

"ఇతరుల ముందు గూడా నన్ను తక్కువ చేయాలనుకుంటున్నావా?.. లేక (బతిమాలించుకోవటం నీకు సరదానా?.. బయల్దేరు! వెంటనే బయల్దేరు!"

"నేను రాను!"

"ఎందుకని?"

"నా కిష్టం లేనప్పుడు నాకు రావాల్సిన పనేం వున్నది?"

"అంటే నీ ఉద్దేశ్యం— మనస్సులో ఒకటి పెట్టుకొని పైకి ఒకటి అంటున్నాననా?... నీవు రావడం ఇష్టం లేకపోతే ఎందుకు రమ్మంటాను?" అతడి అభిమానం దెబ్బతిన్నది. ఆమె సూటియైన ప్రశ్న నుండి అతడు ఎటూ తప్పుక లేకపోయాడు.

"ఏమో.. అవన్నీ నాకు తెలియవు" అన్నది తలెత్తకుండానే.

"ఏమో.. అవన్నీ నాకూ తెలియవు! ఐదు నిముషాల్లో తయారయి నాతోపాటు రావాలి!" అంటూనే వెనక్కు తిరిగి బయటకు వచ్చేశాడు ఆమె గదిలో నుండి.

రాజశేఖరానికి గోపన్న ముందు పోతానేమోనని పౌరుష మొచ్చింది. ఆమెను ఎలాగైనా తనతో పాటు తీసుకువెళ్ళాలనే పట్టుదల హెచ్చింది.

తరువాత పది నిముషాలకు—రాజశేఖరం కారులో ఎక్కి కూర్చొన్న తరువాత—అరుణ బయటకు వచ్చింది.

క్షణం ఆమెను చూస్తూనే విభ్రాంతి చెందాడు రాజశేఖరం. ఇంతవరకు ఆమెను ఎన్నడూ అలాంటి ఆకారంలోనూ, అలాంటి అందంతోనూ చూడలేదు. లైటు గులాబి రంగు టెర్లిన్ చీరె కట్టుకున్నది. అదే రంగు జాకెట్టు. పక్కపాపిడి తీసుకున్న నల్లని జుట్టులో ఎడంవైపుగా రోగులాబి. నుదుట పొడుగ్గా దోసగింజలా తిలకం దొట్టు.. క్షణం సర్వం మరిచి ఆమెనూ, ఆమె నడకనూ చూస్తూ కూర్చుండి పోయాడు రాజశేఖరం.

మరుక్షణంలోనే అరుంధతి గుర్తుకు వచ్చింది. మొఖమంతా రంగులు మారగా చెమటలు పట్టసాగింది.

బిగుసుకు కూర్చొని— శూన్యంలోకి చూడసాగాడు.

గోపన్న వెనగ్గా ఇంటికి తాళం వేసివచ్చి అరుణ ఎక్కిన తరువాత తానూ ఎక్కి బండిని కదిలించాడు.

అతడి కళ్ళు గర్వంతో మెరుస్తున్నాయి.

దానికీ కారణం వున్నది— అరుంధతి వెళుతూ వెళుతూ అతడితో చెప్పింది— ఈ రోజున రాజశేఖరం అలాంటి కోరిక కోరి వుండకపోయినా అతడే వాళ్ళిద్దరూ కలిసి అలా షికారుకు వెళ్లేటందుకు ప్రతిపాదన చేసి వుండేవాడు.

పూళ్ళో నాలుగు రోడ్లూ తిరిగారు.

ఇద్దరూ—రైల్లో ప్రయాణీకుల్లా ఒకళ్ళకు ఒకళ్ళు తెలియని వాళ్ళలా—వాళ్ళకు వాళ్ళే ఏవేవో వూహించుకుంటూ కూర్చుండిపోయారు.

రోడ్లన్నీ జనంతో నిండి—ఆ సాయంత్రం ఏదో నిండుగా, గంభీరంగా— వాళ్ళ మనస్సుల్లాగానే వున్నట్లనిపించింది.

"ఏదైనా సినిమాహాలుకు తీసుకు వెళ్ళమంటారా బాబు!" గోపన్న అడిగాడు.

"వద్దు.. వద్దు!" రాజశేఖరం అరుణా ఒక్కసారే అన్నారు.

అలా అంటూనే ఒకళ్ళ మొఖంలోకి ఒకళ్ళు విచిత్రంగా చూసుకున్నారు.

ఇద్దరికీ నిప్పుల మీద కూర్చున్నట్లుగానే వున్నది.

"వద్దు.. ఎక్కడనైనా.. మనుష్యులు అంతగా తిరగని ప్రదేశంలోకి తీసుకువెళ్ళు.. విశ్రాంతిగా కాస్సేపు కూర్చొని వద్దాం!"

బండిని అమరావతీ రోడ్డు మీదకు తిప్పాడు.

—ఇప్పుడు "కాదూ—వెనక్కు తిరిగి ఇంటికి వెళ్దాం అనుకున్నా"— గోపన్న ముందు ఏదో తప్పు చేసినట్లుగా మొఖం పెట్టవల్సి వస్తోంది.

అలా రెండువైళ్ళు — కాలేజీ హాస్టల్సు దాటేంతవరకు వాళ్ళకు మౌనమే శరణ్యమయింది.

అక్కడ రోడ్డు ప్రక్కన గడ్డిని చూస్తూనే—"కాసేపు బండి ఆపు గోపన్నా.. ఇక్కడ కూర్చుంటాం!" అన్నాడు.

బండి ఆగింది.

సూర్యుణ్ణి కొండలు కడుపులో దాచుకున్నాయి.

"అరుణా. దిగు.. కాసేపు ఇక్కడ కూర్చుందాం!" చాలా సహజంగానూ, సాత్వికంగాను వున్నది కంఠం.

అరుణ దిగింది.

రాజశేఖరం దిగుతుంటే "పట్టుకోమంటారా?" అని అడగబోతుండగానే ఆమె భుజం మీద చేయి వేసి క్రిందకు దిగాడు.

ఆమె రోడ్డు ప్రక్కగా నడవసాగింది.

రోడ్డుకు ఒటూ ఇటూగా వున్న పచ్చటి గడ్డి కూర్చోమన్నట్లుగా ఆహ్వానిస్తోంది. ఆ చల్లని వాతావరణంలో దూరంగా ఫ్యాక్టరీ గొట్టాలలో నుండి వస్తున్న పొగ విస్తృతంగా వున్నది. దూరాన రోడ్లను కప్పేస్తున్నట్లుగా వున్న ఒకటిరెండు మర్రిచెట్లు ఏదో భయంకరంగా అటు పోయే ప్రయాణీకుల్ని తమ ఒళ్ళోకి లాక్కుంటున్నట్లుగా వున్నాయి.

రాజశేఖరం గడ్డిలో కూర్చొని ఒక్కసారి నలువైపులా చూచాడు. దూరంగా నున్న రేడియో స్తంభాల మీద ఒక్క క్షణం చూపు నిలిచింది. ఆవైన మంగళగిరికొండ.. దాని మీద అందంగా తెల్లగా మెరుస్తున్న పానకాలస్వామి దేవాలయం..

"మంగళగిరి ఎప్పుడైనా వెళ్ళావా అరుణా?"

"లేదు!"

"అమరావతి?"

"లేదు..!" తల అడ్డంగా తిప్పింది.

అటు పోతున్న ఒకళ్ళిద్దరు వీళ్ళిద్దర్ని వింతగా చూస్తూ ముందు కడుగులు వేస్తున్నారు.

"నీవువచ్చాక ఎన్నాళ్ళయింది అరుంధతి దగ్గరకు వచ్చి?"

"సంవత్సరం దాటిందేమో.."

ఒక్క క్షణం ఏవేవో తెలియని ఆలోచనలు అతడిని ఉక్కిరిబిక్కిరి చేసి మరో ప్రపంచంలో పడవేసినయి. అయోమయంగా అర్థరహితంగా ఆమె మొఖంలోకి కన్నార్పకుండా చూస్తూ "అరుంధతి నిన్ను ఎందుకు తీసుకువచ్చుకున్నదో నీకు తెలుసా?" అడిగాడు.

ఆత్రంగా గుండెలు బిగపట్టుకొని ఆమె సమాధానం కోసం చూడసాగాడు.

"జాలితో.."

"దేనికి?"

"నేను ఎవ్వరూలేని అనాధను గనుక..!"

"సరే! అలాగే అనుకుందాం.. మరి నన్నెందుకు తీసుకువచ్చిందో నీకు తెలుసా?"

అరుణ బిత్తరపోతూ అతడి వంక కన్నార్పకుండా చూడసాగింది.

తరువాత కొద్ది క్షణాలకు కళ్ళు బరు

ళాగా సాగం వార్చి, వేళ్ళతో గడ్డిని అటూ యిటూ కదుపుతూ, "ఏమో.. నాకేం తెలుసు." అన్నది.

"ఉహూఁ. నాకు తెలియదు!" అని తల అటూ యిటూ త్రిప్పసాగింది. ఆమె ముఖం కందగడ్డలా అయింది.

రాజశేఖరం ఆలస్యం చేయకుండానే, "నేనూ అరుంధతీ కొద్దిరోజులలో వివాహం చేసుకోబోతున్నామనైనా నీకు తెలుసా?" అమాట అంటూ చటుక్కున మొఖం పక్కకు త్రిప్పుకున్నాడు.

"అక్కా —!" ఒక్క ఉదుటున ఆ మాట ఆమెనుండి వెలువడింది.

"అవును —అరుంధతి నేనే!" నొక్కి నొక్కి అన్నాడు —అతడి కంఠంలో ఏదో తెలికదనం గూడా మిళితమై యున్నది.

సహజమైన మానవుడి ప్రవృత్తి - తన నుండి తన ప్రియమైన వస్తువు ఎవరు దూరం చేస్తున్నారో తెలుసుకున్నప్పుడు ఆ వ్యక్తిని ద్వేషించటం - వీలు చిక్కినప్పుడల్లా మనస్సును గాయపరచటం మాటలతో చిత్రహింస చేయటం జరుగుతుంది. అలాగే రాజశేఖరాన్ని,—తనకు అరుంధతిని అరుణ దూరం చేస్తున్నది— అనే ఊహ నరనరాన వ్యాపించి వున్నది. అందుకనే ఆమెను అమితంగా ద్వేషిస్తున్నాడు. కసురుకుంటున్నాడు. కోపగిస్తున్నాడు. ఆమె మనస్సును అన్నివిధాలా గాయపరుస్తున్నాడు.

గాలి రంయ్యన వీచింది.

ఆపైన — వాళ్ళ భావోద్రేకాల నడుమ మాటల నడుమ —మబ్బులు ఎప్పుడు పట్టినవో —జల్లు విపరీతంగా కొట్టసాగింది.

వీళ్ళను తుంటరిగా వదిలి, చాలాదూరం గా వెళ్లిన వన్న పరుగెత్తుకుంటూ వచ్చాడు.

రాజశేఖరం లేచి నిలబడ్డాడు.

పాలిపోయిన మొఖంతో, అరుణా అచేతనంగా లేచి నిలబడింది. తూలుతున్న ట్లుగా ముందుకు అడుగులు వేయసాగింది.

రాజశేఖరం అనుసరించాడు.

వాళ్లిద్దరూ బండి ఎక్కేటప్పటికే తడిసి ముద్దయ్యారు.

అరుణ వణుకుతున్న పళ్ళను బిగించి, మోకాళ్ళ మీద గడ్డాన్ని ఆనించి శూన్యంలోకి చూస్తూ కూర్చున్నది.

రాజశేఖరం మనస్సు ఏదో తెలియని తేలికదనంతో— స్వేచ్ఛగా హాయిగా తేలిపోతుంది.

చివరికి కూర్చున్న అతడు తడుస్తున్నప్పటికైనా బాధపడటంలేదు.

"ఎక్కడైనా ఆపమంటారా బాబూ." గోపన్న అడిగాడు వెనక్కు తిరిగి. "మీరు బాగా తడిసిపోతున్నారల్లే వున్నది!"

"అక్కర్లేదు.. పోనీయి!"

ఇంటికి వెళ్లేటప్పటికి వాళ్ళ శరీరాలు నదిలో మునిగి బయటకు వచ్చినట్లున్నాయి.

తరువాత అరగంటకు తల ఒళ్ళు తుడుచుకొని భోజనానికి ఆయత్తమయ్యాడు రాజశేఖరం!

* * *

రాత్రి నిద్రలేని అరుణకు చాలా ఆలస్యంగా మెలకువ వచ్చింది. ఆమె కళ్ళు ఎర్రబడి మొఖమంతా పీక్కుపోయి వున్నది. క్షణక్షణానికి ఆమెను దహించివేసే ప్రశ్న— 'ఎందుకిలా జరిగింది?' అనే!

కిటికీలో నుండి తొంగి చూస్తున్న సూర్యుడు మరింత కలవరపరిచాడు.

వడివడిగా లేచింది.

"కాఫీ అయినా పెట్టలేదు! ఆయన ఏం చేస్తున్నారు?"

రాజశేఖరం పడుకున్న గదిలోకి వచ్చి విభ్రాంతి చెందింది. ఇంకా అతడు లేవనే లేదు!

ఇంకొద్దిగా ముందుకు వచ్చి దోమతెర తొలగించి చూచింది.

అతడు, బరికిడయినా కప్పుకున్న దుప్పటయినా తీయలేదు. పెద్దగా ఒక్కసారి మూలిగి, పక్కకు ఒత్తిగిల్లి మాత్రం పడుకున్నాడు.

"ఏమిటి? ఏమైంది?.. లేవండి!" అన్నది ఆత్రంగా కాస్త ముందుకు వంగి.

దుప్పటి తొలగించి పేలవంగా అరుణ మొఖంలోకి చూస్తూ, "వళ్ళంతా నొప్పులుగా వున్నది.. తలంతా బరువుగా...ఏమిటోగా వున్నది!" అని మొఖం పక్కకు తిప్పుకోబోయాడు.

"జ్వరంగాని రాలేదు గద ?"

రాజశేఖరం చేయెత్తాడు. "చూడు!"

అరుణ అతడి చేయి తాకి చూచింది.

"మాడిపోతున్నది!" అన్నది భయం భయంగా అతడి మొఖంలోకి చూస్తూ.

"రాత్రి రెండుసార్లు వాంతులు గూడా అయినాయి!"

"ఎందుకని?"

"ఏమో!" చిన్నగా నవ్వటానికి ప్రయత్నించాడు.

"నన్నెందుకు లేపలేదు?" మూతిరు ముడి వేసి అడిగింది.

"..అంతగా అవసరం అనిపించలేదు!" నిర్లిప్తంగా అని పక్కకు తిరిగి పడుకొని ముసుగు కప్పుకున్నాడు. "కాఫీ తయారవ్వగానే లేపు.. మొఖం కడుక్కొని త్రాగుతాను!"

..డాక్టర్‌కు కబురంప వద్దా?"

"నాకు అంత పెద్ద రోగమేమీ లేదుగాని అనవసరంగా నీవు గాభరా పడి నన్ను గాభరా పెట్టబోకు!" విసుగ్గా, విసురుగా వచ్చినయి ఆ మాటలు.

అరుణ క్షణం ముందుకు వంగి ఏదో కోపంతో అనబోయింది. కాని నిగ్రహం జయించటంతో, ఒక్క నిట్టూర్పు విడిచి వెనక్కు తిరిగి వంట యింట్లోకి వెళ్లి, కాఫీకి నీళ్ళు స్టౌ మీద పడవేయటంతో నిమగ్నురాలయిపోయింది!

కాఫీ తయారయ్యేటప్పటికి యిరవై నిముషాలు పట్టింది.

ఆమె తిరిగి పేస్టూ, నీళ్ళూ తీసుకొని వచ్చేటప్పటికి లేచి తల పట్టుకొని కూర్చొని వున్నాడు రాజశేఖరం.

"కండ్లు తిరుగుతున్నయ్యా?"

"లేదు!"

"బాత్‌రూంలోకి రాగలరా... ఇక్కడే బేసిన్ తెచ్చి పెట్టమంటూ?"

అతడు ఆమె మాటలను వినిపించుకోకుండానే, "గోపన్నను పిలువు" అన్నాడు.

"దేనికి?.. ఏం కావాలో చెప్పండి!"

"నన్ను అనవసరంగా విసిగించబోకమని నీకు లక్షసార్లు చెప్పాను!!! నేను చెప్పిన పని చేయటమే నీ వంతు!" తీవ్రంగా అన్నాడు తలెత్తి.

అతడి మాటలకు ఆమె మొఖం జేవురించింది. కోపం గుండెల్ని తక్కింది. విసురుగా బయటకు నడిచి పక్కగా వున్న గోపన్న గుడిసె దగ్గరకు అడుగులు వేసింది.

(ఇంకా వుంది)

## పెద్దకథ:



వసుంధర

పి.యస్.నారాయణ

### 3

పదకొండు గంటలయింది

కోపంతో వున్న అరుణకు రాజశేఖరం గదిలో కాలు పెట్టటం అంటేనే అసహ్యమేసింది. 'ఎందుకు అలాంటి వ్యక్తి కోసరం తను తాపత్రయపడాలి' అనుకున్నది.

కాని—సూర్యుడు నడినెత్తి మీదకొస్తున్న కొలది ఆమెలోని కోపం మంచులా కరిగిపోయి దానిస్థానే జాలి ఉద్భవించసాగింది.

దానికి తోడు డాక్టర్ వెళుతూ వెళుతూ రాజశేఖరానికి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చినయ్. బాగా తడవటంతో జల్బుబ మీద జ్వరం వచ్చింది.. చాలా జాగ్రత్తగా వుండండి.. అవి ఇలితిని ఏన్యుమోనియా లోకో దింపించుకున్నారంటే తరువాత ఎక్కువరోజులు బాధపడవలసి వస్తుంది!"

ఒక్కక్షణం—అక్కయ్యను రమ్మనమని వ్రాద్దామా—అని అనుకున్నది.

అక్కడ ఆమెకు ఎలా వున్నదో?

అతడి గదిలో కాలుపెట్టి "ఆకలవుతున్నదా?" అని అడిగింది.

"ఇప్పుడు టైం ఎంతయిందో నీకు తెలుసా?" తీక్షణంగా చూస్తూ అడిగాడు రాజశేఖరం.

"పదకొండు గంటలయి వుంటుంది!"

"పదకొండు గంటలయినా ఆకలిగాకుండా ఎలా వుంటుందనుకున్నావ్?"

"ఆకలయినప్పుడు అడగవచ్చు గదా?" నుదురు చిట్లించి అన్నది.

"అడగందే యివ్వదలుచుకోలేదా?"

"అడగందే మీకేం కావాలో నాకెలా తెలుస్తుంది?"

"రోగిష్టి మారి వాడికి ఏం కావలో తెలుసుకునేటంత లోకజ్ఞానం గూడా నీకు లేదా?" మంచం మీద కోపంతో లేవబోయాడు.

అతడిని గంట పట్టి కడుపులో పేగులు కొరుక్కు తింటున్నయి.

కాని అరుణను పిలిచి అడగటానికి అహం అడ్డుపడింది. ఆమె లేనిదే, ఆమె ఆసరా లేనిదే ఒక్కక్షణం గడవదనే ఆపోహ ఎక్కడ ఆమె పడుతుందోనని!

కాని ఆమె బాధ అతడికి అర్థంగాదు.

అరుణ గిరుక్కున వెనక్కు తిరిగింది.

ఫ్లాస్కులో కాఫీ గాజుగ్లాసులోకి వంచి తీసుకువచ్చి రాజశేఖరం మంచం పక్కకు స్టూలు లాగి దాని మీద మోత అయ్యేలా పెట్టింది.

అతడు లేచి కూర్చొని త్రాగసాగాడు.

"అక్కయ్యను రమ్మనమని వ్రాద్దామనుకుంటున్నాను!" అరుణ తలవంచుకొని అన్నది.

పెదాల దగ్గర పెట్టుకోబోతున్న గాజుగ్లాసును వెనక్కు తీసుకొని, తలెత్తి, కళ్ళు పెద్దవి చేసుకొని ఆమె మొఖంలోకి చూస్తూ "నీకు ఇలాంటి పనులు చేయాలంటే బాధగా వున్నదా? చెప్పు అరుణా!.. చెప్పు!... నాకు ఎవరి ఆసరాను అక్కరలేదు..నీ కంత కష్టంగా వుంటే చెప్పు.. ఏ ధర్మాసుపత్రి

లోనైనా జేరుతాను.. అంతేగాని..!'' అతడి మొఖం కందగడ్డలా మారింది. అతడి పెదాలు వణుకుతున్నాయి.

"ఏ దుకు లేనిపోనివి కల్పించుకొని, మీరు బాధపడి నన్ను బ ధపెడతారు?'' అన్నది తీక్షణంగా కంఠం హెచ్చించి "అరుణా

"నేను బ ధపడితే పడుతున్నానేమోగాని, నిన్ను మాత్రం బ ధపెట్టటం లేదు!'' అతడూ తీక్షణంగానే అన్నాడు.

"చేసేవన్నీ చేస్తూ... ఈ అనవసరపు మాటలు దేనికి?''

"ఏం చేశాను?'' వేవబోతున్నట్లుగా ముందుకు వంగి అన్నాడు.

"ఏం చేశారు మీకు తెలుసు, నాకు తెలుసు... ఎందుకు నన్నిలా బాధపెడతారు? నేను మీకేం అపకారం చేశాను?.. నన్ను ఇంతగా హింసించటం వలన మీరు పొందే ఆనందమేమిటి?'' ఉక్కిరి బిక్కిరి అయ్యేలా అడగదల్చుకున్నవన్నీ అడిగివేసింది.

గిరుక్కున వెనక్కు తిరిగి, లోపలకు పోబోయింది.

"అరుణా! రాజశేఖరం కంఠం ఆమె కాళ్లకు బంధాలు వేసింది.'' ఆగు అరుణా!

తీక్షణంగా చూడసాగింది రాజశేఖరం మొఖంలోకి.

"ఏంవన్నావ్...మళ్లీ అను... నా మూలకంగా నీవు...

"అవును, ముమ్మాటికీ నిజం!..మీరు నన్ను, నా హృదయాన్ని చిత్రహింస చేస్తున్నారు.. గుండెల్ని రంపంతో కోసి, నెత్తురు విరజిమ్ముతున్నారు... నరనరాల్ని పట్టుకు బయటకు లాగి మెలిపెడుతున్నారు. నన్న ఒక మనిషిగాను, మానవత్వమున్న స్త్రీగానూ అసలు గుర్తించటమే లేదు.. ఏదో ఆగ్బర శత్రువులా..'' తరువాత ఆమెకు నోటి వెంట మాట పెగల్లేదు. తడబడింది. కోపంతో ఒణకిపోయింది. తల విసురుగా విదిలించి పక్కగదిలోకి [illegible] మయింది.

రాజశేఖరానికి మొఖాన చాచికొట్టినట్లని పించింది. మనిషి ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

మరుక్షణంలోనే ఆమె చెమటలు పట్టిన మొఖం కళ్ళ ముందు కదలగా, లేచి వడివడిగా అవతల గదిలోకి [illegible] బోయాడు.

కాని ఏదో తెర — మత్తులాంటి తెర ముందు అడ్డంగా నిలబడింది. కాళ్లను ఎవలో కట్టివేశారు. తల విదిలించి, కదల కుండా కూర్చొని "గోపన్నా'' అని పిలి చాడు.

తర వాత కొన్ని నిమషాలకు వచ్చిన గోపన్నతో, "చిన్నమ్మగారు ఏం చేస్తు న్నారో చూడు!'' ఆతృతగా అన్నాడు.

గోపన్న లోపలక వెళ్లిన వైపే చూస్తూ, తనూ లేవవల్సి వస్తుందన్నట్లుగా పక్కె మీద ముందుకు వంగి కూర్చు న్నాడు.

తిరిగివచ్చిన గోపన్నన చూస్తూనే లేవ బోయాడు.

"వంటింట్లో స్టౌ వెలిగిస్తోంది!''

అతడి మొఖం బిగుసుకుపోయింది!

అరుణ భయాన్ని, కోపాన్ని జయించింది!

* * *

మూడురోజుల తరువాత —

రాత్రి పదిగంటలప్పుడు —

గదిలో గుడ్డి దీపం వెలుగుతోంది.

రాజశేఖరం పర్యం పరచి — అపస్మారిక స్థితిలో అప్పటికి రెండురోజుల బట్టి పడుకొని వున్నాడు.

డాక్టర్ సలహాతో — అరగంటకీ, గంటకీ — అతడు నోరు తెరిచి మూలుగుతున్న సమయంలో అరుణ చెంచాతో గ్లూకోజ నీళ్లు పోసేది.

ఆమెకీ ఈ రెండురోజుల బట్టి ఆహారం లేద . నీళ్లు లేవు. నిద్రలేదు. గోపన్న దూరంగా కళ్లార్పకండా చూస్తూ కూర్చొని వున్నాడు.

ఈ పరిస్థితుల భయంతో కొట్టుకు లాడుతుంది అరుణ. రెండురోజుల క్రితమే అరుంధతికి ఉత్తరం వ్రాద్దామనుకుం టుండగా ఆమె వద్ద నుండే జాబు వచ్చింది.

అందులో ఇలా వున్నది.

"చెల్లి!

మా అత్తగారు మొన్నరాత్రి పన్నెండు గంటల సమయంలో, అనారోగ్యంతో కొన్ని దినాల బాధపడిన తరువాత కన్నుమూశారు. ఆ రోజు ఉదయం నుండి కాస్త తేలిగ్గా వుండటంతో వేం ఎంతో తృప్తిపడి తేలిగ్గా శ్వాస పీల్చుకున్నాం. కాని అనుకో కుండా ఆ రాత్రి ఆగె వెళ్లిపోయింది.

ఇక, నేను ఇక్కడ పనులన్నీపూర్తయితే గాని రాలేను. సుమారుగా పది, పదిహేను రోజులు పట్టవచ్చు.

మా బావ ఏమంటున్నాడు? నేను వచ్చే ముందు నీక చెప్పినట్లుగా — అతడిని మలుచుకోవటం నీ చేతిల్లోని పని అరుణా! అంతేగాదు — పురుషుణ్ణి అత్యున్నత స్థానానికి తీసుక వెళ్లినా, అధః పాతాళానికి త్రొక్కివేసినా — ఒక్క స్త్రీయే వేయ గలదు:

అతడు పిచ్చివాడు. అమాయకత్వం ఇంకా వీడలేదు. ఆ అమాయకత్వమే అతడిని పెంకివ డుగా గూడా చేస్తోంది.. పిచ్చితనంతో గూడిన పెంకితనంతో ఏవేవో వాగవచ్చు — వాటిని నీ వేవీ లెక్కించవద్దు. అతడు నీవాడు నీ సొమ్మును నీ కెంత జాగ్రత్తగా చూచుకుంటావో, ఎంతగా భద్రపరుచుకుంటావో — అతడి విషయం లోనూ అలాగే ప్రవర్తించు!

నీకు భగవంతుడు ఎల్లప్పుడూ అండ దండగా నిలుస్తాడు. నీ జీవితం సుఖ వంతమవుతుంది.

ఇట్లు

నీ శ్రేయస్సు కోరే నీ అక్క

అరుంధతి''

ఆమె ఉత్తరంచదివి క్షణంలో హేళనగా నవ్వుకున్నది.

మరుక్షణంలోనే —

ఆవేశంతో హృదయం ఎగిరెగిరి పడింది.

తన కిష్టంలేని వ్యక్తితో తన జీవితం ఎలా గడపగలదు [illegible]..

తనను రాజశేఖరం ఇష్టపడటం లేదని తెలిసే ఇంకా అరుంధతి అ ఉద్దేశ్యంతోనే ఎందుకున్నది

దానివల్ల ఎవరికి లాభం

ఉహూ.......

ఇవన్నీ ఆలోచించవలసి సమయం దాటి పోయింది — ఎన్నడూ తన హృదయాన్ని అతడికి అర్పించివేసింది — ఇప్పుడు అక్కయ్య కోరినట్లుగా అతన్ని త వైపు త్రిప్పు కోవటమే తన వాడిని చేసుకోవటమే — తన విధి! తన చేయవల్సిన పని!

ఇక ఏ ఆలోచనా వద్దు!

రాజశేఖరం మూలిగాడు. అటూయిటూ బాధగా కదిలాడు. అరుణ లేచి, గ్లూకోజ నీళ్లున్న గ్లాసు చేతిలో తీసుకున్నది. చెంచాతో నీళ్ల నోట్లో పోయబోయింది

"ఆకలవుతంది.. కాసిని కాఫీ ఇవ్వ రాదూ!''

అరుణ పక్కనున్న ఫ్లాస్కు మరుక్షణం లోనే చేతిలోకి తీసుకున్నది.

గ్లాసులో పోసి, "లేచి కూర్చో లేరు.. చెంచాతో పోస్తాను!'' అన్నది.

"నీ యిష్టం!'' నూతిలో నుండి వచ్చి నట్లుగా వున్నాయి మాటలు. ఒకగుక్క కాఫీ త్రాగాడు. గొంతంతా ఎండి గరగర

కాడుతోంది.

"నీ కళ్ళు అంత ఎర్రగా వున్నయ్యేం!" అంత నీరసంలోనూ కళ్ళు చిట్లించి చూస్తూ అడిగాడు.

అతడి ప్రశ్నకు ఆమె కళ్ళమ్మట నీళ్ళు గిర్రున తిరిగినయ్.

"ఏడుస్తున్నావు గూడానా?..ఏమైంది?.

"నాకు భయమేస్తోంది!"

"నేను చచ్చిపోతాననా?" పేలవంగా నవ్వాడు.

అతడి మాటలకు మరింత భయంతో ఆమె ముఖం బిగుసుకు పోయింది. నోట మ్మట మాట పెగలక అచేత నయింది.

"పిచ్చిదానా!...... నేను చచ్చిపోతే నీకు దేనికి భయం!" మళ్ళా నవ్వటానికి ప్రయత్నించాడు.

ఆమె కళ్ళల్లోకి జాలిగా చూచాడు.

"ఛా! భయపడకు...... ఇది మొండి ఒండలే.... అంత త్వరగా చావదు!'

అతడి మాటలకు మరింత భయ పడింది.

"జ్వర తీవ్రత వలన కాదుగదా..... ఈ పిచ్చి పిచ్చి మాటలు!"

గ్లాసు అక్కడే పెట్టి, ముఖం పక్కకు తిప్పుకొని, దుఃఖాన్ని దిగమింగుకుంటూ, లేచి వెళ్ళ బోయింది.

"ఆగు అరుణా!...... భోజనం చేశావా?" చాలా నెమ్మదిగా అడిగాడు.

"లేదు!"

"ఏం?.."

"రెండురోజుల బట్టీ అమ్మగారు మంచి నీళ్ళయినా త్రాగటం లేదు బాబూ!" గోపన్న అన్నాడు.

తల పక్కకు వాల్చి, గోడ ప్రక్కగా కూర్చున్న గోపన్న మొఖంలోకి ఒక్కసారి చూచి, అరుణ మీదికి చూపు మరలుస్తూ, "ఏం అరుణా?.. ఎందుకని?" ఆత్రుతగా అడిగాడు.

"రెండురోజుల బట్టీ నాకు స్మారకమే లేదు!"

"నిజంగానా?"

"అవును!"

ఒక్కక్షణం నిశ్శబ్దంగా శూన్యంలోకి చూసి, కృతజ్ఞతాపూరిత కంఠంతో, నంగి నంగిగా, "కృతజ్ఞుణ్ణి అరుణా!.. నీవు చేసిన సహాయానికి, నీవు చూపిన ఆదరానికి కృతజ్ఞుణ్ణి.. ఎప్పుడో అప్పుడు నీ ఋణం తప్పక తీర్చుకుంటాను!" అన్నాడు.

అక్కడ నిల్చోటం ఇష్టం లేనట్లుగా వెళ్ళిపోతూ, అరుంధతి వ్రాసిన ఉత్తరం గుర్తుకు రావటంతో వెనుతిరిగి, "అక్కయ్య ఉత్తరం వ్రాసింది... అత్తగారు పోయారటు... పది పదిహేను రోజుల్లో వస్తా నన్నది!"

"అరె పాపం!" నిట్టూర్పు విడిచాడు.

"ఇదిగో.. మీకూ ఒకటి వ్రాసింది!"

"చించి చదువు..."

"మీరు చదవండి లే.. " ఆమె గుండె దడదడ లాడింది—దానిలో ఏ వున్నదో?

కవరు చించి, కాగితం మడతను మడత గానే వుంచి అతడి చేతికిచ్చింది.

"బావా!

అరుణ నీది.. ఆమెను సంతోషపెట్టినా, దుఃఖ పెట్టినా అనుభవించేది నీవే!

—అరుంధతి"

రెండే రెండు వాక్యాలు.

అతడి కళ్ళు చికాకును వ్యక్తం చేశాయి.

విసురుగా కాగితాన్ని నలిపి దూరంగా విసిరివేశాడు.

"అరుంధతీ!" కసిగా అనుకున్నాడు.

అరుణ—అందులో ఏ వున్నదో క్షణంలో గ్రహించింది!

మొఖం పాలిపోగా, పక్కగదిలోకి పరు గెత్తుకుపోయింది!

* * *

ఐదురోజులు అయింది.

రెండురోజుల క్రితమే జ్వరం తగ్గటంతో పత్యం పెట్టమన్నాడు డాక్టర్.

పదిగంటల కల్లా అన్నీ సిద్ధం చేసి అతడి గదిలోకి వచ్చింది అరుణ.

కొద్దిరోజుల జ్వరానికే కళ్ళు గుంటలు పడి, మొఖమంతా పీక్కుపోయింది. గడ్డం పెరగటంతో మరింతగా నీరసించినట్లు కనబడుతున్నాడు రాజశేఖరం.

జాలిగా అతడి మొఖంలోకి ఒక్కసారి చూచి కంచాన్ని స్టూలు మీద పెట్టి అన్నం వడ్డించింది.

ఒక ముద్ద తిన్న తరువాత, "నోరు ఎలా వున్నది.. తిన బుద్ధి వేస్తున్నదా?" అడి గింది.

"వూఁ.. అని మూలిగాడు. చిన్నగా తల గూడా వూపాడు. కాని, కాస్త తినేటప్పటికే వెగటు వేసింది. ఆ కంచంలోనే చేయి కడిగేసుకొన్నాడు.

"తిన్నది కాస్తే అయినా— నిద్ర మాత్రం పోగూడదు!" అరుణ అన్నది.

"ప్రయత్నిస్తాను!"

"ప్రయత్నించటం కాదు— పోవటానికి వీల్లేదు!" ఒత్తి పలికింది.

"సరే!"

"ఏమైనా పుస్తకాలు తెచ్చి ఇవ్వమం టారా?"

"చదువలేకపోవచ్చు... కళ్ళు నెప్పులు పుడతయ్యేమో "

"నిజమే... పోనీయ్ నన్ను చదవమం టారా?" కంఠంలో సహజత్వం ఉట్టి పడింది.

కాని—అదీ అతడిని అంతగా సంతృప్తి పరచలేకపోయింది.

అరగంట చదివేటప్పటికే అతడికి విసుగు వేసింది. ఆవులింతలు పరామర్శించ సాగినయ్.

చికాకుతో, అసహనంతో అటూఇటూ కదిలాడు. అరుణ పుస్తకం మూసివేసింది.

"అరుంధతి ఎప్పుడు వస్తుంది?" ఉన్న ట్లుండి రాజశేఖరం అడిగాడు.

"ఏమో?"

"నీకు వ్రాసిన ఉత్తరంలో ఏమీ వ్రాయ లేదా?"

"అక్కడి పనులన్నీ పూర్తయిన తరువాత వస్తానని వ్రాసింది!"

"అంటే నాలుగురోజుల్లో రావచ్చు నన్నమాట!" నిట్టూర్పు విడిచాడు.

కాని ఆ నిట్టూర్పు ఆమె గుండెల్లో బాకుగా పొడుచుకున్నదని అతడికి తెలి యదు!

అరుణ మొఖం పక్కకు తిప్పుకుంటూ, "మీకే కష్టాలు నాలుగయిదు రోజుల్లో తీరుతయి లెండి!" అన్నది.

"ఇవి కష్టాలో, సుఖాలో నాకలా— తెలియదుగాని— ఆమె రావటంలో నాకేదో తృప్తి వున్నది— అంతే!" అన్నాడు కళ్ళు సగం వాల్చి.

"తృప్తి అంటూ లేనప్పుడు— ప్రతిదీ కష్టంగానే తోస్తుంది—అది సహజం గూడా!— కాదంటారా?" ఆమె ఆ సంభా షణను అంతటితో త్రుంచి వేయదలుచుకో లేదు.

"మళ్ళీ నన్ను ఆ గాడిలోకి లాగేస్తా

వ్వావో!" అతడి నిరసమైన మొఖంలో పేలవమైన నవ్వు కొట్టవచ్చినట్లుగా కనబడింది.

"ఆ వలయం నుండి మనం దూరదూరంగా తిరుగుదాం... ఈ నాల్రోజులు!" అన్నాడు. ఒక్కక్షణమాగి, పశ్చాత్తాప కంఠంతో, "అరుణా! మీ అక్కయ్య లేని ఈ కొద్ది రోజుల్లోనయినా నీకు నా ప్రవర్తన వింతగాను, కఠినంగాను తోచి వుండవచ్చు.. దానికి నన్ను క్షమించగలవా?" అన్నాడు— అది, ఇద్దరు మానవత్వమున్న మనుష్యుల నడుమ నడిచే సంభాషణ!

"దాని వలన లాభం?"

"నా తృప్తి!"

"అసంతృప్తితో గడచిన రోజుల్లో విడిపోయిన సంఘటనలను మననం చేసుకొని క్షమాపణలను కోరుకోవటంలో తృప్తి గనుక మీరు పొందగలిగితే— మీరు కోరిన ప్రశ్నకు సమాధానం ఆలోచిస్తాను—, ఐతే నాకు కొద్ది టైం కావాల్సి వస్తుంది."

"నా ప్రవర్తన క్షమార్హం కాదంటావా?" తెలియని ఆదుర్దాతో ముందుకు వంగి అడిగాడు. కంఠం బొంగురుపోయింది. ఆమె మాటలు అతడిని దెబ్బ తీసినయ్.

అరుణ కళ్లల్లో నీళ్లు చిమ్మినయ్.

"అలా ప్రవర్తించే సమయంలో ఈ అవసరం వస్తుందనే అనుకున్నారా?" వోర చూపుతో రాజశేఖరాన్ని చూచింది. మసగ మసగ్గా కనబడ్డాడు.

ఆమె ప్రశ్నలు అతడి శరీరాన్ని తూట్లు పొడుస్తున్నాయి.

తడబడ్డాడు. "లేదు..లేదు!"

"మరి?"

రాజశేఖరం మాట్లాడలేకపోయాడు.

అరుణ తిరిగి అన్నది: "అసలు నామీద మీ కెందుకింత ద్వేషం?.. మిమ్మల్ని హృదయంలో పెట్టుకు పూజిస్తున్న నన్ను ఎందుకు కాలితో తన్ని— అప్పుడప్పుడూ మొఖాన నీళ్లు చల్లుతున్నారు? మీ ప్రవర్తన నా కవగతమే కావటంలేదు. నాకిది పరీక్షా?"

"............"

"ఊహూ.. ఈనాడు మిమ్మల్ని వదలి తిరుచుకోలేదు.. అంతేగాదు.. నాకు జీవితంలో శాంతి కావాలనుకుంటే నాలోని కొన్ని అనుమానాలను నివృత్తి చేసుకోక తప్పదు! ఆమె మాట చాలా స్వచ్ఛంగా వున్నది.

అతడు బాధతోనూ, భయంతోనూ ఆమె ముఖంలోకి చూచాడు.

"చెప్పండి!.. నేనంటే మీ కెందుకింత ద్వేషం.. ఊహూ.. కప్పదాట్లు వేయవద్దు.. నిజం చెప్పండి!" తల వూగిస్తూ అన్నది.

ఆమె వెనక్కుపడి వున్న జడను ముందుకు లాక్కొని చివరలను వేలితో అటూ యిటూ కదిలించసాగింది.

"నీ వంటే ద్వేషమని ఎవరన్నారు?" తలెత్తకుండానే అడిగాడు.

"ఎవరైనా అనాలా?.. మీ ప్రవర్తనే చెబుతోంది!"

"లేదు అరుణా! లేదు.. నీ వంటే నాకు ద్వేషం లేదు.. నిన్ను ద్వేషించవల్సిన కారణం నాకులేదు! అన్నాడు త్వరత్వరగా రాజశేఖరం అబద్ధాల భవంతులను పేరుస్తూ!

"మరి?"

తటాకంలో అతి ప్రశాంతత ఏర్పడింది. గాలి వీయటంలేదు. అల కదలటంలేదు. పక్షులేమైనయ్యో తెలియటమే లేదు.. ఆ మధ్యాహ్నపు ఎండ— భయంకరమైన ఎండ— ఎక్కడా ఏ ప్రాణినీ కదలాడనీయటంలేదు!

"...నేనే ఉద్దేశ్యంతో ఇక్కడకు వచ్చానో, ఇలా ఎందుకు సంభవించిందో నాకు అర్థమే కావటంలేదు.. అరుంధతి పేపర్లో ప్రచురించిన ప్రకటన నా జీవన రథానికి అడ్డపడింది. ..నా తెలియని ఆలోచనల నడుమ భయపడుతూ, భయపడుతూ ఈ గృహంలో కాలుపెట్టాను..' ఏదో అతీతమైన శక్తి అతడిని ఆవహించింది. అతడిని ఏదో మత్తులాంటి తెర చుట్టివేయగా అతడి నోటి నుండి మాటలు వెలువడసాగయి. జరిగిన సంగతి విని అచేతనుడయ్యాను. అందమైన అరుంధతి మొఖాన కుంకుమ లేకపోవటం సహించలేకపోయాను. ఆ స్థితిలోనే ఒకనాడు ఆమె నా మీద కురిపించిన ద్వేషాన్ని మర్చిపోయాను.. తిరిగి ఆమెను ప్రేమించసాగాను. ఆమెను నా గుండెల్లో, నా హృదయంలో పొదివి పెట్టుకున్నాను. పూజించాను.. కాని, ఈ పూజకు ఈ బాంధవ్యానికి నీవు అడ్డు నిలబడ్డట్లు నిపించింది. పరిస్థితులు బుజావు పరచసాగినయ్. నీ వంటే భయం కలిగింది. నీ మీద కోపం రగిలింది నీ మీద ద్వేషం నన్ను, నా నరనరాన్ని పట్టుకు పీడించసాగింది. ఏం చేయాలి? నేనుగాదు అరుణా!.. నా పరిస్థితులలో ఎవరున్నా ఇలాగే ప్రవర్తిస్తారు.. నిజం అరుణా నిజం.. నాలోనూ మానవత్వమున్నది— నీ వంటే జాలి వున్నది—కాని, ఆ పరిస్థితుల నడుమ నిన్ను ఇరికించి వూహించుకున్నప్పుడు మాత్రం.." అతడు, ఆవేశంలో వూగిపోతున్నాడు.

అరుణ అతడి ఆవేశానికి కలవరపడ్డది.

"మీరు పడుకోండి..!" అన్నది. లేచి నిలబడి మొఖం పక్కకు తిప్పుకొని కన్నీళ్లు తుడుచుకున్నది.

పక్కగదిలోకి త్వరత్వరగా వెళ్లబోతూ "పోనీ... నన్ను మీ నడుమ నుండి వెళ్లిపొమ్మంటారా" అడిగింది.

తూలి పడబోయింది.

"నీ యిష్టం!"

* * *

"అరుణా!"

సమాధానం రాలేదు.

"అరుణా!"

ఆ గృహంలో ఉదయమైన ఎనిమిది గంటల సమయంలో— సూర్యుడు అప్పటికే తన తీవ్రతలో పరిసరాలను ముడుచుకున్నప్పుడు— రాజశేఖరం నిద్ర లేచిన తరువాత—మొట్టమొదటిసారిగా అతడి కంఠం నుండి వెలువడిన మాటలు అవి!

"అరుణా!"

అరుణ పలకలేదు.

గోపన్న వచ్చాడు.

"అరుణ లేదా?.."

రాత్రి అరుణ మాటలతో వెలిగించిన అనుమానం కళ్లముందు నిజమయ్యేలా కనిపిస్తోంది!

ఆత్రుతగా— తెలియని భయంతో- గోపన్న మొఖంలోకి చూచాడు.

"అరుణ లేదా?.. ఎక్కడకు వెళ్లింది?"

"వస్తున్నారు బాబు.. కాఫీ పెడుతున్నారు!"

అతడికి తెలియకుండానే అతడు తేలిగ్గా శ్వాస పీల్చుకున్నాడు. తరువాత పది నిమిషాలకు అరుణ బయటకు వచ్చింది. ఆమెను చూస్తూనే ఆశ్చర్యపోయాడు.

తలారా స్నానం చేసి, జుట్టును వదులుగా జారవిడిచి చివర ముడి వేసుకున్నది. పెట్టెలో నుండి తీసి కట్టుకున్న ఇస్త్రీ పట్టుచీర ఆమె మొఖంలో తెలియని హుందాతనాన్ని పెంపొందించింది. నుదుట

పెట్టుకున్న కుంకుమ విశాలమైన ముఖంలో వింత కాంతులను వెదజల్లుతోంది.

ఆమె కళ్ళల్లోని కాంతి, పెదాల మీద చిరునవ్వు ఆ పరిసరాలలో చల్లని, తెల్లని వెన్నెలను కురిపిస్తోంది.

"నేను నిర్ణయానికి వచ్చేశాను!" అన్నది అరుణ.

అతడు ముఖం కడుక్కొని, ముఖాన్ని తుడుచుకుంటున్న వాడల్లా, చేతిలోని తువ్వాలును అలాగే పట్టుకొని, "ఏమని?" ఆశ్చర్యంగా అడిగాడు.

"నేను ఇక్కడి నుండి వెళ్ళిపోదామనుకుంటున్నాను!"

అతడికి ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో అర్థం కాలేదు— మౌనాన్ని నెత్తిన రుద్దుకొని గుడ్లప్పగించి చూడసాగాడు.

పక్కనేదో నీడ కదిలి క్షణంలో మాయమయింది. ఇద్దరి గుండెల్లోనూ భయం గూడుకట్టుకుంటోంది. దీనికి పర్యవసానం ఏమిటి?

అరుణకూ—

ఏమి చేయాలో పాలుపోక పోయినప్పటికి ఆ గృహంలో ఇక తను ఉండటం— అందునా రాజశేఖరం అంత స్పష్టంగా చెప్పిన తరువాత—ఎవరికీ శ్రేయస్కరం కాదు అనిపించింది.

మరి అక్కయ్య ఎందుకని ఇంకా అలాంటి వూహల్లో వున్నది?

అతడి ప్రవర్తన ఆమెకు అవగతం కాలేదా?

లేక—?

తెలిసీ—ఆమె అంగీకరించ లేకపోతోందా?

ఆమె అంగీకరించని పక్షంలో—అతడు ఇంకా అలాంటి కోరికల కలల్లో ఎందుకుంటాడు?

ఏమో?..ఏమో?

..అదంతా తనకు తెలియని వల..అర్థంగాని చిక్కు ప్రశ్న...

ఈ భారతదేశంలో నాకు వుండటానికి కావాల్సిన జానెడు చోటు ఎక్కడా దొరకదంటారా"

తిరిగి వాళ్ళ నడుమ గంభీరత అల్లుకుంటున్నది.

"అలా దొరకని పక్షంలో నేను జీవించి మాత్రం లాభమేం వున్నది"

"అరుణా!" అతడు ఆవేశపడ్డాడు. "నన్ను అర్థంచేసుకోలేవా ..నన్ను, నామాటలను అర్థం చేసుకో అరుణా!..నా ప్రవర్తన అవమానంగా వున్నదా?.. ఆలోచించు అరుణా! జాలిగా ఆమె ముఖంలోకి చూశాడు.

"నాకు అర్థం గాకపోవట మేమిటి?" గంభీరంగా అన్నది. "మిమ్మల్ని పూర్తిగా అర్థం చేసుకోగలిగాను.. చేసుకున్నాను గూడా.. ఇది నేను హృదయపూర్వకంగా చెబుతున్న మాటలు!" ఆమె వక్షం ఉవ్వెత్తున లేచింది.

ఆమె కనురెప్పల చివర్లకు నీరు పెట్టింది.

ఆమె ఏదో చెప్పబోయింది.

అతడు అడ్డుపడదలుచుకోలేదు.

"చెప్పు!" కాస్త వంగి అన్నాడు.

"చిన్నతిపాతిగా.. ఉహూ.. మొట్టమొదటిసారిగా మీ వద్ద చనువు తీసుకొని నాలోని భావాల్ని, నా ఉద్దేశ్యాలని— మరొకరి, ముందుంచలేనివి- మీ ముందుంచుతున్నాను. నన్ను మీరు హృదయ పూర్వకంగా అర్థం చేసుకుంటారనే ఆశిస్తాను!"

ఆమె ఒక్కక్షణం ఆగింది.

అతడి ఆత్రుతతో గూడిన చూపులు ఆమె చెప్పబోతున్న మాటలకు ఒత్తాసు పలికినయ్.

ఆమె తిరిగి గొంతు విప్పింది.

"చాలా ఇరుకయిన పరిధి గీసుకొని ఆశలను కోరిక అను గగన కుసుమాలుగా భావించుకుంటూ జీవితాన్ని మా తల్లిదండ్రుల వద్ద గడిపాను. కాని, నన్ను ధనరూపేణానే గాకుండా, ఆత్మీయుతతో గూడా పేదదాన్ని చేస్తూ భగవంతుడు నా తల్లిదండ్రులను నాకు దూరం చేశాడు.. నా జీవితం చీకటిలోను, భయంలోనూ చుట్టుకుపోయి వున్న క్షణాలలో— నాకు ఏం చేయాలో తెలియని పరిస్థితులలో—ఎలా జీవించాలో గూడా తెలియని పరిస్థితులలో—నెత్తిన ఎవరయితే ఈ కష్టాలను రుద్దారో—వారే అక్కయ్య రూపంలో నా ఎదుట నిలబడి— తిరిగి నాకు మంచి జీవితాన్ని ప్రసాదించారు.

దాన్తో నేను గడిచిన జీవితాన్ని, జీవితంలో చీకటిని మరిచిపోయి పెదాలకు నవ్వును రుద్దుకో ప్రయత్నించాను. కళ్ళకు వెలుగు పులుముకున్నాను. ముఖంలో ఆనందాన్ని చిందించుకున్నాను. నేను మరో ప్రపంచంలో కాలు పెట్టాను!

అటువంటి నాకు—నా కళ్ళముందు ఓ వ్యక్తి నుంచి —'ఈయనే నీ భగవంతుడు!' అని అక్కయ్య ఓ శుభదినాన చెప్పింది.

ఆనాడే ఆయన పాదాల వద్ద మోకరిల్లాను. ఆయనకు నా హృదయాన్ని అర్పించాను—కాదు, కాదు— నా సర్వస్వాన్ని అర్పించాను. ప్రతిక్షణం ఆయన రూపాన్ని కళ్ళ ముందుంచుకొని, ఆయనతో నా భావి జీవితపు వెలుగును, ఆనందాన్ని చూసుకుంటూ గడిపాను. ఆయనే నా జీవితం అనుకున్నాను—"

ఆమె ఆవేశంతో ఒక్కక్షణమాగింది.

రాజశేఖరము ఆవేశంతో ఊగిపోగాడు.

"ఎవరా వ్యక్తి"

అరుణ అరక్షణం గూడా వ్యర్థం చేయకుండానే, "మీకు కెందుకొచ్చిందా అనుమానం... ఆయన మీరే!" అన్నది.

"అరుణా!"

"అవును..మీరే!.. అక్కయ్య నా హృదయంలో వెలిగించిన దేవుడు మీరే! — నా హృదయాన్ని, నన్ను అర్పించి—నా సర్వస్వం అయినది మీరే.. ఇక మరెవ్వరూ కాలేరు గూడా!"

"అరుణా!"

"మీరు ఆవేశపడవద్దు... నన్ను!" ఆమె తల విదిలించింది. "మీకు ఆవేశం కలిగించాలనేది నా ఉద్దేశ్యమే కాదు.... తల అలుపాయిటూ వూపింది. ఆమె కళ్ళు రెండూ కన్నీటి కుండలయినాయి.

"..భగవంతుడు తిరిగి చిన్నచూపు చూచాడు. పరిస్థితులు చాలి ముఖాన కొట్టినయ్. నన్ను, నా మనస్సుని, నా హృదయాన్ని నా సర్వస్వాన్ని నలిపివేసినయ్. నన్ను పిప్పి పిప్పి చేసినయ్.. ఉహూ!.అన్నీ ఎందుకు ఇప్పుడు!" ఆమె ఏడుపు ఆపుకోలేకపోయింది ఎక్కువవ్వింది. "నా కలలు కరిగిపోయినాయి! నా మీద దురదృష్ట దేవత వల విసిరి బిగించి వేసింది...నేనేం చేయను?.. నేనేం చేయగలను?.."

ఆమె ఏడుపు ఆపుకోవటానికి ప్రయత్నించలేదు.

చటుక్కున రాజశేఖరం పాదాల వద్ద కూర్చున్నది.

ఆమె రెండు చేతులతో అతడి ఒక్కకాలి

నీకాద వుంది, కంఠంలోని గీటెని, కను రెప్పలుమూసి నయినా ఓపమన్న, "మీపాదాల దగ్గర చోటు యివ్వమని అడిగే శక్తి నాకులేదు.. నన్ను జీవితాంతం మీ గుండెల్లో పదిలి పెట్టుకొని ఉంచుకోమని అడిగే హక్కూ నాకు లేదు.. కాని నాదొక్కటే కోరిక— నా చివరి కోరిక— నా హృదయం తహతహతో మీ ముందుంచుతున్న కోరిక— మీరు నన్ను కోపగించవద్దు.. అపార్థం చేసుకోవద్దు! అంతే.. సర్వం మరిచిపోండి... నేను చేసిన తప్పులన్నీ క్షమించండి.. నన్ను ఈ భారతదేశంలోని ఒక అభాగ్య స్త్రీగా మాత్రం గుర్తుంచుకోండి... అదే నాకు శాంతి. అదే నా జీవితాశ!.." అన్నది. తల ఒరిగిపోతుండగా, ఈరోజే వెళ్ళిపోతున్నాను. మరెన్నడూ మన జీవితంలో కనబడనంత దూరం వెళ్ళిపోతున్నాను... కాని, ఎక్కడున్నా నా హృదయం మీ వద్దే వుంటుంది., జీవితాంతం, మొట్టమొదటి సారిగా. నా అంతట నేనుగా నన్ను అర్పణ చేసుకున్న మీ మీదే...నా.." ఆమె నోట మాట పెగల్లేదు.

కళ్ళు తిరగపోగినయ్..

రాజశేఖరమూ ఆవేశంతో ఆమె రెండు బుజాలు పట్టుకొని ఆమె మొఖంలోకి చూస్తూ ముందుకు వంగబోయాడు.

ఎవరో నెట్టేసినట్లుగా తలుపు తెరుచుకున్నది.

ఇద్దరూ ఉలిక్కిపడి తలెత్తి వాకిలి వైపుకు చూశారు.

అరుంధతి!

ఆమె వారిద్దరూ కూర్చొని వున్న దృశ్యం చూస్తూనే చటుక్కున మొఖం పక్కకు తిప్పుకున్నది— ఆమె కళ్ళు ఆనందంతో నవ్వినయ్!

* * *

"అయితే అరుంధతీ! నీ మనస్సు మార్చుకోలేనన్న మాట.. నా మాటకు విలువ యివ్వలేనన్న మాట.. ఇకసరే! నేనెందుకిక్కడ?.. నేను వెళ్ళిపోతాను!"

"ఆవేశ పడబోకు బావా!.. ఆలోచించు... సావధానంగా ఆలోచించు.. మనస్ఫూర్తిగా ఆలోచించు బావా!" అరుంధతి అన్నది— తలెత్తకుండానే.

ఆమె వూరినుండి— ఇక్కడి అర్థంగాని పరిస్థితులను గోపన్న అర్థహీనంగా వ్రాసినప్పుడు— అనుకోకుండా ప్రయాణమయి వచ్చింది.

ఆమె వచ్చినవాడు—రాత్రి భోజనాలయిన తరువాత అసలు విషయం అనుకున్నట్లుగానే ప్రసంగంలోకి వచ్చింది.

రాజశేఖరం—ఆమె మనస్సు మార్చుకోకపోవటంతో —కోపంతో గంయ్మన లేచాడు.

అరుంధతి అనునయిస్తోంది.

అరుణ ఏమీ చేయటానికీ పాలుపోని పరిస్థితులలో గుండెను చిక్కబట్టుకొని, భగవంతుని ప్రార్థిస్తూ— వారిద్దరినడుమ ప్రేక్షకురాలిగా నిలబడిపోయింది.

ఉండి ఉండి— రాజశేఖరం కోరచూపులు ఆమె మీద ప్రసరిస్తున్నయి.

"...ఇలాంటి పరిస్థితులు ఏర్పడతయ్యని నేను కలలో గూడా అనుకోలేదు. జరిగిందేదో జరిగిపోయింది.. ఇక నేను నిన్ను వివాహం , చేసుకుంటాను అనేది కల్లోమాట.. అది ఎన్నడూ జరగని పని. దానిని గురించి నీవు ఏమాత్రమూ ఆలోచించాల్సిన అవసరం లేదు.."

"అలాంటప్పుడు.. నా మాట వినలేని నీవు.. నీ మాట మాత్రం నేను వినాలని ఎలా అనుకుంటావ్?" ఆమె మాటను, మధ్యలోనే త్రుంచివేస్తూ కోపంగా అన్నాడు. "నేను తెల్లవారుతూనే వెళ్ళిపోతున్నాను. ఇక ఒక్కక్షణం ఇక్కడ వుండలేను.. ఉండవల్సిన అవసరం లేదు!"

"సరే నీ యిష్టం!" అరుంధతి విసురుగా లేచి నిలబడింది. "ఎవరు ఎవరికి చెప్పగలరు?.. 'ఏది భావ్యమో, ఏది కాదో గూడా గ్రహించలేని స్థితిలో వున్నప్పుడు నేను తాపత్రయ పడి ప్రయోజనమేవున్నది?" అంటూనే గిరుక్కున తిరిగి లోపలికి వెళ్ళబోయింది. "ఇంత వయస్సు వచ్చిన తరువాత—జ్ఞానహీనులవుతున్న వాళ్ళని ఒక్క ఆ పైన వున్న భగవంతుడే రక్షించగలడు!"

ఆమె అన్న చివరిమాటలు అవి!

రాజశేఖరం మాట్లాడలేదు.

అరుణకు మాట పెగల్లేదు.

* * *

తెల్లవారింది.

అప్పుడే జనం మేల్కొన్నా రన్నట్లుగా బిందెల చప్పుళ్ళు, పాలవాళ్ళ కేకలు వినబడుతున్నయి.

అరుణ లేచింది.

పక్కమంచం మీద అరుంధతి కనబడకపోవటంతో, తనకు ఆలస్యంగా మెళకువ వచ్చినందుకు పశ్చాత్తాప పడుతూ మంచం మీద నుండి లేచి ఇవతల గదిలోకి వచ్చింది.

రాత్రి ఆమెకు నిద్రలేదు అరుంధతి అనుకోని రాక— ఆమెను మరింత అయోమయంలో పడవేసింది ఒకవిధంగా సంతోషించింది! ఏది ఏమైనా—రాత్రి ఆమెకు నిద్రలేదు!

ఎక్కడా అరుంధతి అలికిడిలేదు.

వంటయింటి వైపుకు వెళ్ళింది

ఆ తలుపు తెరవనయినా లేదు

రాజశేఖరం గదిలో వున్నదేమోనని అక్కడకు వచ్చింది.

అక్కడా లేదు.

అప్పటికే రాజశేఖరం ఏదో కాగితం చదువుతూ కూర్చొని వున్నాడు

అది అరుంధతి వ్రాసింది

అందులో ఇలా వున్నది

"బావా!

కోరికలు గుర్రాలయితే మనుష్యుల చేతిలో కళ్ళాలు లేకపోవటం మహా విపత్తు సుమా! అందుకు నీవే నిదర్శనం ఒకనాటి నేను గూడా అనుకో!

నిన్ను నేను నిందించటంలేదు బావా! నా ఖర్మకు విచారిస్తున్నాను అరుణ దురదృష్టానికి జాలి చెందుతున్నాను . నీ మూర్ఖత్వానికి సిగ్గుపడుతున్నాను.

ఏది ఏమైనాగాని— నా నిర్ణయం ఇదే— నేను ఈ రోజున మీ నుండి— ముఖ్యంగా నీ నుండి— ఏదో తెలియని ప్రదేశంలోకి వెళ్ళిపోతున్నాను.. బహుశ అది తిరిగిరాలేని ప్రదేశమేమో గూడా!

అది నిజం! అరుణ నీది దానిని కాదనగలశక్తి నీకేగాదు.. ఆ భగవంతుడికి గూడా లేదేమోననిపిస్తోంది నాకు!

అంతేగాదు—నీవు ఈ విషయంలో పరాజితుడువవుతావనేది నిస్సందేహం — నా కోరిక గూడా!

నేను తిరిగి ఈ గృహంలో కాలు పెట్టటమనేదే నీ కోరికయినట్లయితే— అది నీవు అరుణను వివాహం చేసుకున్ననాడే జరుగుతోంది! తప్పదు బావా తనని తానుగా అర్పించుకున్న స్త్రీకి అన్యాయం జరగటం మరొక స్త్రీ సహించలేదు. అరుణ—నీవు లేని అరుణ జీవించలేదనేది

నేను తెలుసుకున్న నగ్నసత్యం— అది నీకు తెలిసి వుండవచ్చునుగాని నిన్ను విషపు పొరలు క్రమ్మివేసినయ్.

సరే! ఇక— నే నెక్కడ వుండేది తెలుసుకోవట మంత కష్టం నుంటి నీకుండదు. నీవు అరుణను వివాహం చేసుకున్న మరుక్షణంలోనే అదుర్భేధ్యమైన రహస్యం పటాపంచలవుతుందనేది నిస్సందేహమే!

అసలు— దీనికంతటికీ కారణం—నేను, —హృదయంలేని నేను— నీ జీవితం ఇలా అస్తవ్యస్తానికి కారణం నేను— రాక్షసినైన నేను— ఈనాడు పశ్చాత్తాపంతో కృంగి కృశించిపోతేనేం, నీ విూద జాలి కురిపిస్తేనేం —ఆనాడు కావాలని, నిన్ను దూరం చేసుకోవాలని—నిన్ను కుంటివాడిని చేసి (ఇప్పటి వరకు నీ కుంటికాలికి కారణం నేనని నీకు లీలగానైనా వూహ వచ్చి వుండకపోవచ్చు— నీ హృదయం నాకు తెలుసు బావా!) ఉహూ.. దేవుడు సరియైన శిక్షే నాకు విధించాడు బావా— దానిని ఎవరూ తప్పించలేరు..

కాదనకు బావా— నాయీ కోరికను జాలితో నలిపి వేయకు బావా — ఏమీ తెలియని అమాయిక అరుణను నీ మొండి పట్టుదలకు బలి యివ్వబోకు బావా —

అలా అంటూ జరిగితే— నేను సహించలేను, నేను భరించలేను, నేను జీవించలేను.

—అరుంధతి ''

రాజశేఖరం చేతిలోని కాగితం నిర్విరామంగా చదివి అయోమయంగా తల ఎత్తటంతోనే అరుణ అడిగింది· ''అక్కయ్య పొద్దున్నే ఎక్కడకు వెళ్లింది''

''వెళ్లిపోయింది!''

''ఎక్కడికి''

''ఏమో!''

''అంటే —''

ఏదో పగిలినట్లనిపించింది — కళ్ల ముందు ఏదో భయం కరమైన వస్తువు పగిలి వెయ్యి ముక్కలు విరజిమ్మి నట్లనిపించింది— ఆమెకు అర్థమయింది!

ప్రపంచమే గిర్రున తిరుగుతున్నట్లనిపించగా భయంతో, బాధతో బిగుసుకు పోయింది.

వెలుగు కను మరుగయింది. చీకటి వలయవ్యాప్తమయి నట్లనిపించింది. చిన్నగా అక్కడక్కడ గిర్రున తిరుగుతూ, నల్లబడి ఐ

పోతూ, ఆకారాన్ని కోల్పోతూ—నల్లని ముద్దలా మారిపోయింది.

అరుణ కుప్పగా కూలిపోయింది.

రాజశేఖరం సర్వం మరచి దిక్కులు తోచక చూస్తున్న రాజశేఖరం — ప్రోతకు తలఎత్తాడు.

అరుణ—క్రిందపడి, గిలగిలలాడుతూ, కాళ్లూ చేతులూ కొయ్యలా బిగుసుకు పోగా—విరుచుకుంటుంది.

నోటిలో నుండి తెల్లని నురుగు, భయంకరంగా ఎదుటి మనిషిని నలిపివేస్తూ, కలిచివేస్తూ—స్మృతిహీన అయిన అరుణకు మరింత భయానక రూపాన్ని కలిగిస్తూ వెలువడుతుంది.

రాజశేఖరానికి ఏం చేయాలో తోచలేదు. అయోమయమయింది.

వణికిపోయాడు.

అరుంధతి!

—అరు

ఎవరు .. ఎవరు .. ఎవరు

ఉహూ....

కొన్నిక్షణాలు కొన్ని యుగాలయినయి.

లేచి నిలబడ్డాడు. శరీరమంతా చల్లబడుతోంది. కళ్ల ముందు పరిసరాలు మసకమసకగా కనబడుతున్నయి. భూమే గిరగిరా తిరుగుతున్నట్లనిపించింది.

చేతిలోని కాగితాన్ని ఉండ చుట్టి దూరంగా విసిరి వేశాడు.

చేతిక్రిందకు కర్రను జేర్చుకొని వంటయింట్లోకి పరుగెత్తాడు.

గ్లాసుతో నీళ్లు తీసుకువచ్చాడు.

అరుణ తల దగ్గరగ కూర్చున్నాడు. చిన్నగా మొఖాన నీళ్లు చల్లసాగాడు.

ఆమె రూపం—రేగిన జుట్టుతో, పాలిపోయిన చెక్కిళ్లతో, విరిగిన పెదాలతో— జాలిగొలిపే ఆమె రూపాన్ని—మసకమసకగా కనబడుతున్న ఆమె మొఖాన్ని కన్నార్పకుండా చూస్తూ కూర్చుండిపోయాడు.

అతడిలో ప్రళయం రేగింది. తుపాను గాలులు ప్రారంభమయినయి— తిరిగి మరుక్షణంలోనే చప్పబడిపోయింది. నీరు కారిపోయాడు.

ఏం చేయాలో తోచని పరిస్థితి!

తరువాత కొన్నిక్షణాలకు— శూన్యంలోకి చూస్తూ కూర్చున్న అతడు కదిలాడు ఆమె తలను తన ఒళ్లోకి జేర్చుకున్నాడు.

వంగి ఆమె మొఖంలోకి చూస్తూ నీళ్లు చల్లుతున్న అతడి మొఖంలో వింత మార్పు వచ్చింది. కళ్లు కాంతితో వెలగసాగినయి. చేతులు దృఢంగా పని చేయసాగినయి. మనిషిని నీరసం వీడిపోయింది.

ఇక ఈలాంటి పరిస్థితి నీ కెన్నడూ ఏర్పడదు అరుణా! అన్నంత ఖులంగా వున్నాయి అతడి చేష్టలు.

అతడికి అప్పుడే తెల్లవారినట్లనిపించింది!

(అయిపోయింది) ●

